అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక: డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 93962 18955

సంపుటి : 17 సంచిక : 228 | 27-09-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష

### అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

2 లో..

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహా నగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

## బీహార్‌లో ఎన్నికల తాయిలం



### ఒక్కో మహిళ ఖాతాలో పదివేలు

### మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం

వివరాలు 2లో..

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవ రాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం.

## భారీ వర్షాల ప్రభావం

# పలు విమానాల దారి మళ్లింపు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

తెలంగాణతో పాటు- హైదరాబాద్ నగరంలో కూడా వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వానల కారణంగా పలు విమానాలను దారి మళ్లిస్తున్నట్లు- శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కోల్‌కతా - హైదరాబాద్ ముంబై - హైదరాబాద్, పూణే నుంచి శంషాబాద్‌కు రావాల్సిన మూడు ఇండిగో విమానాలను విజయవాడకు దారి మళ్లించినట్లు- అధికారులు తెలిపారు. భారీ వర్షాల ప్రభావం ఇలాగే ఉంటే.. ఇంకా మరికొన్ని విమానాలను కూడా దారి మళ్లించే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అలాగే వానల కారణంగా విమాన రాకపోకలకు



కూడా ఆలస్యం అవుతోందని చెప్పుకొచ్చారు. దీంతో ప్రయాణికులు ఇబ్బందికి గురవుతున్నారు. విమానాల రాకపోకలకు ఆలస్యం, మళ్లింపు విషయాన్ని ప్రయాణికులు గమనించాలని శంషాబాద్ ఎయిర్ పోర్టు అధికారులు సూచించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

# బిఆర్ఎస్ అభ్యర్థిగా గోపీనాథ్ సతీమణి

హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిని భారత రాష్ట్ర సమితి ప్రకటించింది. ఇటీవల మృతిచెందిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. దీంతో అభ్యర్థి పేరును పార్టీ వెల్లడించింది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేయనుంది. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అ




భ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని సునీత పేర్కొన్నారు.



## జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

2 లో..

### సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష



2 లో..

## బతుకమ్మకుంట ప్రారంభం వాయిదా

అంబర్‌పేటలో పునర్నించిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాన్ని ఆదివారానికి వాయిదా వేశారు. హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైంది.

# కిషన్ రెడ్డి చేసిందేమిటో చర్చకు సిద్ధం: మహేశ్ కుమార్ గౌడ్

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ముద్దాయిగా నిరూపించబడ్డారని శిక్ష తప్పదని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఫార్ములా- ఈ కార్ రేసులో కెటిఆర్ తప్పు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..మూసి సుందరీకరణను బిఆర్ఎస్‌తో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అని సూచించారు. తెలంగాణకు కిషన్ రెడ్డి తెచ్చిన ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం అని సవాల్ విసిరారు. కేంద్రం దగ్గర బిసి బిల్లు ఎందుకు పెండింగ్ లో ఉందో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రయత్నిస్తే బిసి బిల్లు ఆమోదం పొందుతుందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.





## మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

పేజీ 2లో

## చాకలి ఐలమ్మకు కెసిఆర్ నివాళి

గజ్వేల్, అక్షరకలం ప్రతినిధి

పాలకులు అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను అటు న్యాయస్థానాల్లో ఇటు క్షేత్ర స్థాయిలోనూ పోరాడి గెలవాలనే ప్రజాస్వామిక స్ఫూర్తిని చిట్యాల ఐలమ్మ తెలంగాణ సమాజానికి అందించింది అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి చిట్యా(చాకలి)ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని కేసీఆర్ స్మరించుకున్నారు. మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ప్రజాస్వామిక, ఆత్మగౌరవ పోరాట పటిమకు నిదర్శనం అన్నారు.





2 లో..

## హైదరాబాద్‌లో కుండపోత వర్షం

# బీహార్‌లో ఎన్నికల తాయిలం

## ఒక్కో మహిళ ఖాతాలో పదవేలు

### మహిళా రోజ్‌గార్‌కు ప్రధాని మోడీ ప్రారంభం

**న్యూఢిల్లీ/పాట్నా, అక్షరకలం ప్రతినిధి**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో బిహార్ ప్రభుత్వం అక్కడి మహిళలకు నవరాత్రి కానుక అందించింది. ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున 75లక్షల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసింది. శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ప్రారంభించడం ద్వారా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు. దిల్లీలో ఉన్న మోదీ వర్చువల్‌గా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్, ఇతర మంత్రులు హాజరయ్యారు. రూ.7,500 కోట్లతో బిహార్‌లోని ఎన్డీయే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చింది. మహిళా సాధికారత, స్వయంఉపాధి కల్పించడం దీని ఉద్దేశం. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఈ స్కీమ్ కింద రూ.10వేలు నేరుగా అందాయి. తర్వాత వివిధ దశల్లో ఆ సహాయం రూ.2 లక్షల వరకు ఉండనుంది. స్వయంఉపాధి కోసం పశుపోషణ, వ్యవసాయం, -టైలరింగ్ వంటి రంగాల్లో ఆ మొత్తాన్ని ఉపయోగించుకోవచ్చని ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది.. ఈ కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ఈ నవరాత్రి సందర్భంగా బిహార్ మహిళల సంతోషంలో నేనూ భాగమైనందుకు ఆనందంగా ఉంది. ఇక్కడ నాకు స్క్రీన్‌పై లక్షలాదిమంది మహిళలు కనిపిస్తున్నారు. వారి ఆశీర్వాదాలు మాకు గొప్ప బలం అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోదీ మీకోసం పని చేస్తున్నారు. గత ప్రభుత్వం అలా కాదు. లాలూ ప్రసాద్ యాదవ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ... సీఎం పదవిని కోల్పోయినప్పుడు.. తన సతీమణిని ముఖ్యమంత్రిని చేశారు. తన కుటుంబం గురించి మాత్రమే ఆందోళన చెందారు. మేం మాత్రం బిహార్ ప్రజలందరి కోసం పనిచేస్తామని విపక్ష ఆర్జేడీపై నీతీశ్‌కుమార్ విమర్శలు చేశారు.

# భారీ వర్షాలపై సిఎం రేవంత్ సమీక్ష

## అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు ఆదేశం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ మహానగరంతోపాటు- రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లోని లోతట్టు- ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో.. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. అలాగే నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని.. ఆ దిశగా సంబంధిత అధికారులను అప్రమత్తం చేయాలంటూ సీఎస్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మరోవైపు హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తుంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. అందులోభాగం ఉద్యోగులకు ఈ రోజు.. అంటే శుక్రవారం సాఫ్ట్ వేరు నిపుణులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలంటూ ఐటీ- కంపెనీలను ఇప్పటికే సూచించింది. అలాగే వివిధ ప్రాంతాల్లోని రహదారులపైకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ బృందాలు రంగలోకి దిగి సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి.

# హైదరాబాద్‌లో కుండపోత వర్షం

## తడిసి ముద్దయిన నగరం

## ఇబ్బందులు పడ్డ నగర వాసులు

## పటాన్‌చెరు వద్ద హైవేపై నిలిచిన ట్రాఫిక్

## కామారెడ్డి, మెదక్ జిల్లాలకు రెడ్ అలర్ట్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. శుక్రవారం కూడా భారీ వర్షం కురుస్తుండటంతో సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగం అప్రమత్తమైంది. ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతా దృష్ట్యా వివిధ కంపెనీలకు మార్గదర్శకాలు జారీ చేసింది. ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఇవ్వాలని సూచించింది. పరిస్థితిని అర్థం చేసుకొని సహకరించాలని కోరింది. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. మరోవైపు హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఛత్రినాక, తార్నాక, హబ్సిగూడ, నాచారం, కూకట్‌పల్లి, జేఎన్టీయూ, నిజాంపేట్, ప్రగతినగర్, ఆల్విన్ కాలనీ, చార్మినార్, యూకత్‌పురా, ఓయూ క్యాంపస్, హైదర్‌నగర్, బాచుపల్లి, వివేకానంద నగర్, చార్మినార్, చాంద్రయణగుట్ట, బహదూర్‌పురా, లాలాపేట్, మల్లాపూర్, ఉప్పుగూడ, బార్కస్, బషీర్‌బాగ్, అబిడ్స్, కోఠి సహా పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మియాపూర్ మంజీరా పైపులైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మైహోం మంగళ మార్గంలో రైల్వే అండర్ పాస్‌లోకి వరదనీరు చేరింది. దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మియాపూర్ మంజీరా పైపు లైన్ రోడ్డు నుంచి కొండాపూర్ మై హోం మంగళ మార్గంలో రైల్వే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ట్రాఫిక్ జామ్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో గురువారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ వద్ద నుంచి రుద్రారం వరకు భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంగారెడ్డి నుంచి ఇస్నాపూర్ వరకు రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వరద నీటిలో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. దీంతో కార్యాలయాలకు వెళ్లాల్సిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, హనుమకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# జూబ్లీహిల్స్‌పై కెసిఆర్ సమాలోచనలు

## సీనియర్ నేతలతో తాజా పరిస్థితులపై సమీక్ష

**గజ్వేల్, అక్షరకలం ప్రతినిధి**

త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీతో గెలుపొందే అవకాశాలు ఉన్నాయని, ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకొని విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని మాజీ సీఎం, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డి, పద్మారావు గౌడ్‌తోపాటు- పలువురు నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలపై కేసీఆర్ దిశానిర్దేశర చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి అంశం పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు- అన్ని నివేదికలు చెబుతున్నాయని కేసీఆర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో కిందిస్థాయి కార్యకర్తలను అప్రమత్తం చేసి తద్వారా ఓటర్లలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందన్నారు. కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పేందుకు జూబ్లీహిల్స్ ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు- తెలిపారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ శ్రేణుల్ని అప్రమత్తం చేయాలని కేసీఆర్ సూచించినట్లు- తెలుస్తోంది.

# బతుకమ్మకుంట ప్రారంభం వాయిదా

**హైదరాబాద్,అక్షరకలం ప్రతినిధి**

అంబర్‌పేటలో పునర్నించిన బతుకమ్మ కుంట ప్రారంభోత్సవాన్ని వాయిదా వేశారు. వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జరగాల్సిన కార్యక్రమాన్ని ఆదివారానికి వాయిదా వేశారు. హైదరాబాద్ నగరంలోని బాగ్ అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట ఆక్రమణకు గురైంది. పెద్దమొత్తంలో భవంతులు వెలిశాయి. మిగిలిన కొద్ది స్థలం కూడా కబ్జాదారుల చేతుల్లో ఉంది. దాన్ని వాహనాల పార్కింగ్ స్థలంగా వినియోగించుకునేవారు. ముళ్ల కంపలు, చెత్తాచెదారం వేసేవారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత బతుకమ్మ కుంట ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ దస్త్రాలను ఆధారాలుగా చూపారు. రంగంలోకి దిగిన హైడ్రా.. ఖాళీ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొంది. అక్కడ ఎక్స్‌కవేటర్లతో తవ్వగా మీటరు లోతులోనే నీరు ఉబికివచ్చింది. దాదాపు రూ.7.15 కోట్లు- వెచ్చించి ఆధునికీకరణ పనులు చేపట్టింది. పిక్నిక్ స్పాట్‌గా తీర్చిదిద్దింది. చిన్న పిల్లలు ఆడేందుకు ఆటస్థలం, వృద్ధులు సేద తీరేందుకు బెంచీలు తదితరాలు ఏర్పాటు- చేసింది. చుట్టూ మెట్లతో కాంక్రీట్ గోడ కట్టింది. ప్రస్తుత వర్షాలకు కుంటలో నిండుగా నీరు చేరి జలకళ సంతరించుకుంది.

# కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే

## నాలుగు కొత్త పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుంది

## నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు

## లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పని


## వైకాపా హయాంలో దెబ్బతిన్న రాష్ట్రం ఇమేజ్

## త్వరలోనే ఐటీ హబ్‌గా విశాఖపట్టణం

## అసెంబ్లీలో సిఎం చంద్రబాబునాయుడు

**అమరావతి, అక్షరకలం ప్రతినిధి**

కార్గో రవాణాలో గుజరాత్ తర్వాత మనమే ఉన్నాం అని సిఎం చంద్రబాబు అన్నారు. కొత్తగా వచ్చే నాలుగు పోర్టుల వల్ల కార్గో రవాణా పెరుగుతుందన్నారు. పోర్టుల నిర్మాణంలో టార్గెట్‌లు పెట్టుకుని పనిచేస్తున్నాం. ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు కూడా వస్తున్నాయి. రవాణాకు ఇన్‌లాండ్ మార్గాలు ఉపయోగించుకుంటాయి. ప్రపంచంలో నాణ్యమైన లాజిస్టిక్స్ ఏపీకి వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. లాజిస్టిక్స్‌లో ప్రస్తుతం 3లక్షల మంది పనిచేస్తున్నారు. ఆ రంగంలో యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తాం అని వివరించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాల అంశంపై ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. వైకాపా పాలనలో పరిశ్రమల యజమానులను బెదిరించి పంపించేశారు. దాంతో పెట్టుబడి దారులకు మన రాష్ట్రంపై నమ్మకం పోయింది. వైకాపా హయాంలో రాష్ట్రం ఇమేజ్‌ను బాగా దెబ్బతీశారు. పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాం. అన్ని రకాలుగా అండగా ఉంటామని పెట్టుబడి దారులకు నమ్మకం కల్పించాం. త్వరలోనే విశాఖ ఐటీ హబ్‌గా మారుతుంది. విశాఖకు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వస్తున్నాయి. 2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం పూర్తి చేస్తాం. డిమాండ్ మేరకు టెర్మినళ్లు, రన్‌వేలు విస్తరిస్తాం. దసరా ఉత్సవాల్లో కోల్‌కతా, మైసూర్ సరసన విజయవాడను చేర్చాం అని చంద్రబాబు వివరించారు. వస్తు రవాణా, ప్రయాణికుల రవాణా లాంటి మాధ్యమాలను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని తెలిపారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారి మార్గాలు, రైల్వే ఇలా వేర్వేరు రంగాలను విస్తృతం చేయాలని సూచించారు. భారత్‌లో లాజిస్టిక్స్ వ్యయం రూ.24.01 లక్షల కోట్లుగా ఉందని చెప్పుకొచ్చారు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97 శాతంగా ఉందని వివరించారు. రవాణా రంగంలో రోడ్ల ద్వారా జరిగే రవాణా 41 శాతం మేర వాటా కలిగి ఉందని తెలిపారు. లాజిస్టిక్స్‌కు అయ్యే వ్యయాన్ని తగ్గించగలిగితే ఉత్పత్తి వ్యయమూ తగ్గుతుందని వెల్లడించారు. ఇది ఉత్పత్తిదారులు, వినియోగదారులతోపాటు- అందరికీ ప్రయోజనం చేకూరుస్తుందని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ ఎకో సిస్టమ్‌లో రైలు, రోడ్డు, జల రవాణాతోపాటు- పైప్‌లైన్ మార్గం కూడా కీలకంగా మారిందని చెప్పుకొచ్చారు. పైప్‌లైన్ ద్వారా గ్యాస్, నీరు, స్లర్రీ లాంటివి రవాణా చేసేందుకు ఆస్కారం ఉందని వెల్లడించారు. మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్ ద్వారా హైయ్యర్ కార్గో రవాణా చేస్తే వ్యయం తక్కువ అవుతుందని వివరించారు. ఏపీకి ప్రస్తుతం డ్రై పోర్టుల ప్రాజెక్టులు పెద్దఎత్తున వస్తున్నాయని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ ఎకో సిస్టమ్ లో మౌలిక సదుపాయాలే ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఉద్ఘాటించారు. దీని కోసం ఓ బ్లూ ప్రింట్ తయారు చేసి వ్యయం తగ్గించటమే లక్ష్యంగా పనిచేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశ లాజిస్టిక్స్ కాస్ట్ రూ.24 లక్షల కోట్లు-. పాత్ హోల్స్ ఫ్రీ రోడ్లు చేయడానికి అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది. డబ్బులు ఎంతైనా ఫర్వాలేదు.. అయితే పాత్ హోల్ ఉంటే వదిలిపెట్టనని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఆదేశించాను. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో బ్లాక్ సాయిల్ అవ్వడంతో వెంటనే రోడ్లు దెబ్బతింటున్నాయి. రాయలసీమలో ఆ ఇబ్బంది ఉండదు. మొదట్లో గుంతల మూలంగా కోల్‌కత్తా నుంచి చెన్నైకి వెళ్లాలంటే నాలుగైదు రోజులు పట్టేది. అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయితో మాట్లాడి స్వర్ణ చతుర్భుజికి శ్రీకారం చుట్టాం. రోడ్లు నాగరికతకు చిహ్నం. 4,739 కిలోమీటర్లు జాతీయ రహదారులు ఏపీలో ఉన్నాయి. వెయ్యి స్కేర్ కిలోమీటర్లకు 53 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉన్నాయి. ఇప్పుడున్నవి కాకుండా రెండు లైన్లు, నాలుగు రైల్వే లైన్లు చేస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. అలాగే హైస్పీడ్ రైల్వే కారిడార్‌కూ కేంద్రం అంగీకరించింది' అని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. హైదరాబాద్- బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ నాలుగు లైన్ల రైల్వే లైన్లు రాబోతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విశాఖపట్నంలో రైల్వేజోన్‌ను ఏర్పాటు- చేశాం. ఆంధ్రప్రదేశ్ నుంచి హైస్పీడ్ రైళ్లు కూడా వెళ్లనున్నాయి. 1053 కిలోమీటర్ల సముద్రతీర ప్రాంతం ఏపీకి ఉంది. గుజరాత్ తర్వాత 320 మిలియన్ టన్నుల కెపాసిటీ-తో మనం హ్యాండిల్ చేయొచ్చు. అయితే 12 మిలియన్ టన్నులను మాత్రమే.. ఇప్పుడు హ్యాండిల్ చేయగలిగే రెండో స్థానంలో ఏపీ ఉంది. రామాయపట్నం ఏప్రిల్ 26వ తేదీకి, మచిలీపట్నం డిసెంబర్ 26వ తేదీకి పూర్తిచేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నాం. ఫిషింగ్ హర్బర్‌లు అన్ని పూర్తయితే మత్స్యకారులకు ఉపాధి లభిస్తోందన్నారు. అమరావతి నుంచి కృష్ణా నదిలో ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ కనెక్ట్ చేశాం. ఏపీలో ఆరు ఎయిర్‌పోర్టుల ఆపరేషన్ జరుగుతున్నాయి.. ఇంకొక్కటి విశాఖపట్నం ఎయిర్ పోర్టు నడుస్తోంది. విశాఖపట్నంలో రానున్న ఆగస్టు కల్లా మరో ఎయిర్ పోర్టు ఆపరేషన్‌కు వస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్యాసింజర్ ట్రాఫిక్ పెరిగిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. స్థానిక భూములు, ట్రాఫిక్ పరిస్థితులు చూసి రోడ్లు వేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. హైవేల విషయంలో దేశంలో రెండో స్థానంలో ఉన్నాం. హైవేల్లో రూ.లక్షన్నర కోట్ల విలువైన పనులు జరుగుతున్నాయి. రైల్వే డబుల్ లైన్లను నాలుగు వరుసలుగా మార్చే అవకాశముంది. రైల్వేలో హైదరాబాద్- బెంగళూరు, హైదరాబాద్- చెన్నై మధ్య హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్లపై చర్చలు జరుగు తున్నాయి. మన రాష్ట్రంలో రైల్వేలో 145 రకాల పనులు జరుగుతున్నాయి. మేం వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్ ప్రారంభించాం. దీర్ఘకాలంగా ఉన్న పెండింగ్ అంశాలపై దృష్టి సారించాం. నియోజకవర్గాల్లో జరిగే అభివృద్ధిపై ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలి. లాజిస్టిక్స్‌పై రూ.2.5లక్షల కోట్లు- ఖర్చు పెట్టే అవకాశం ఉంది. కియా కోసం 8 నెలల్లో రిజర్వాయర్ పూర్తి చేసి నీరు ఇచ్చాం. పక్క రాష్ట్రాలకు వెళ్తామన్న అనేక కంపెనీలను ఏపీకి తెచ్చాం. సత్సంబంధాలు ఉంటేనే పరిశ్రమలు వస్తాయి.. బెదిరిస్తే రావు. పరిశ్రమలను ఇక్కడికి తెచ్చేందుకు అనేక కష్టాలు పడ్డాం అని అన్నారు.



# మరోమారు ట్రంప్ సుంకాల బాదుడు

## ఫార్మా ఉత్పత్తులపై వందశాతం టాక్స్

## భారతీయ ఔషధ పరిశ్రమలు లక్ష్యంగా సుంకాలు

**వాషింగ్టన్ అక్షరకలం ప్రతినిధి**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సుంకాలతో విరుచుకుపడ్డారు. ఫార్మా దిగుమతులపై భారీగా సుంకాలు విధిస్తూ బాంబు పేల్చారు. బ్రాండెడ్, పేటెంట్ ఉన్న ఔషధ ఉత్పత్తుల దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తామని ప్రకటించారు. అమెరికాలో ప్లాంట్‌లను నిర్మిస్తున్న విదేశీ ఔషధ తయారీ సంస్థలకు ఈ సుంకాలు వర్తించవని పేర్కొన్నారు. అదేవిధంగా అప్‌హోల్‌స్టర్డ్ ఫర్నిచర్‌పై 30 శాతం, భారీ ట్రక్కులపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించనున్నట్లు వెల్లడించారు. అలాగే కిచెన్ క్యాబినెట్, బాత్‌రూమ్ వానిటీలపై 50 శాతం టారీఫ్‌లు విధిస్తున్నట్లు- చెప్పారు. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. జాతీయ భద్రతతో పాటు- ఇతర కారణాలను పరిగణనలోకి తీసుకుని ఈ టారిఫ్‌లు విధిస్తున్నట్లు- తన సోషల్ మీడియా మాధ్యమం ట్రూత్ ద్వారా ట్రంప్ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తీసుకున్న ఈ నిర్ణయంతో భారతీయ ఫార్మా పరిశ్రమపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. భారత ఫార్మా కంపెనీలకు అమెరికా అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత్ మొత్తంగా 27.9 బిలియన్ డాలర్ల విలువైన ఫార్మా ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇందులో 8.7 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు అమెరికాకే ఎగుమతి అయ్యాయి. అంటే మొత్తం ఎగుతుల్లో ఇది 31 శాతం. ఇక అగ్రరాజ్యంలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45 శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15 శాతం మన దేశం నుంచి సరఫరా చేసినవే కావడం గమనార్హం.

# నిష్కామక కర్మ !
## (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,సెప్టెంబర్26(ఆర్‌ఎస్‌ఎ): యవ్వనంలో ఉంటే ముసలితనం వచ్చేస్తుందని భయపడతాం. ధనవంతులమైతే అనుకోకుండా పేదవాళ్లమై పోతామేమో అని భయపడతాం. ఏ స్థితిలోనూ భయం కలిగించనిది ఒకే ఒక్కటి. అదే వైరాగ్యం. 'నాకు అక్కర్లేదు!' అనుకునే వాడు ఉన్నంత నిర్భయంగా మరెవ్వడూ ఉండడు. 'నాకిది కావాలి!' అనుకుంటే వంద రకాల తాపత్రయాలు పడాల్సిందే. శివుడు మన్మథుని గర్వాన్ని నిర్మూలనం చేశాడు. మనం కూడా శివ భక్తులమై సంసారంలో ఉంటూనే కామవాంఛలను జయించాలి. అది గ్రహిస్తే యాభై ఏళ్లు దాటే సరికి కాస్త నెమ్మదిగా వైరాగ్య మార్గంలో పడతాం. అప్పుడు నిర్భయంగా ఉండగలుగుతాం. జీవితంలో ఏదైనా భయం కలిగించేదే. పాండిత్యం సంపాదిస్తే, అంతకన్నా ఎక్కువ పాండిత్యం ఉన్న వాడు వస్తాడని భయపడతాం. అందంగా ఉంటే ఈ అందం దెబ్బతింటుందేమోనని భయపడతాం. ఆ గర్వాన్ని జయించాలంటే పార్వతీపరమేశ్వరులిద్దరినీ మనం ఆశ్రయించాలి. నారదుడు మొదలుకుని ముఖ్యమైన మునులందరూ నిరంతరం భగవంతుని ధ్యానంలో గడిపారు. వారి మనః పద్మాలలో శివుడు తుమ్మెదలా విహరిస్తున్నాడు. మనమూ అలా నిరంతరం భగవంతుని ధ్యానంలో గడుపుదాం. మనస్సులో భక్తి తప్ప మరేమీ ఉండకూడదు. 'అంతా నువ్వే!' అని భగవంతుణ్ణి వేడుకోవాలి. దేశం బాగుపడటానికి, జీవితం బాగుపడటానికి ఆధ్యాత్మికతను మించిన మార్గం లేదు. శంకరాచార్యుల నుంచి వివేకానందుల వరకు ఇదే ఆచరించి చూపారు. కావాలను కుంటేనే సమస్యలు వచ్చి పడతాయి. అందువల్ల తాహతుకు మంచి కోరికలను కోరుకుంటే సమస్యలు చుట్టుముడతాయి.

# హైడ్రా చర్యలతో చెరువులకు కళ

### బతుకమ్మ కుంటకు దక్కిన మోక్షం

**హైదరాబాద్,**

హైదరాబాద్‌తో పాటు నగరంతోపాటు నగరం చుట్టూ ఉన్న చెరువుల సంరక్షణపై హైడ్రా పక్కా ప్రణాళికను అమలు చేస్తోంది. బతుకమ్మ కుంటను రక్షించడం ఓ పెద్ద విజయంగా చూడాలి. నిజానికి శుక్రవారం ఇది ప్రారంభం కావాల్సి ఉన్నా వర్షాల కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే అనేక చెరువులకు హైడ్రా విముక్తి కలిగించింది. అనేక ఆక్రమణలను తొలగించింది. కొన్ని తటాకాల విషయంలో అధికారులు హద్దులు మార్చినట్లు, తప్పుడు పత్రాలు సృష్టించినట్లు



హైడ్రా విచారణలో తేలింది. వాటిని చట్టపరంగా ఎదుర్కొనేందుకు కమిషనర్ రంగనాథ్ కేంద్ర ప్రభుత్వ సంస్థ సాయం తీసుకోబోతున్నారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఎన్ఆర్ఎస్సీ నుంచి 45 ఏళ్ల నాటి ఉపగ్రహ చిత్రాలను సేకరించేందుకు సిద్ధమయ్యారు. హైడ్రా, ఎన్ఆర్ఎస్సీ మధ్య త్వరలో ఒప్పందం జరగనుంది. ఇప్పుడు వెనకడుగు వేస్తే.. నగరంలో మిగిలిన అరకొర చెరువులు కూడా కబ్జా అవుతాయని, యుద్ధప్రాతిపదికన వాటిని రక్షించాల్సిన అవసరం ఉందని హైడ్రా భావిస్తోంది. లక్ష్యం నెరవేరే వరకు వెనకడుగు ఉండదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. సరైన ఆధారాలతో కూల్చివేతలు చేపట్టినప్పుడే పనులు లక్ష్యం ప్రకారం కొనసాగుతాయని హైడ్రా భావిస్తోంది. అందులో భాగంగా ఇటీవల కమిషనర్ రంగనాథ్ బాలానగర్‌లోని ఎన్ఆర్ఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. శాస్త్రవేత్తలతో హైడ్రా కార్యక్రమాలను పంచుకున్నారు. చెరువుల రక్షణకు సాయం కావాలని అడిగారు. అధికారికంగా చెరువుల హద్దులను నిర్ణయించి, స్పష్టమైన పటాలను ఇవ్వాలని కోరారు. కొందరు అధికారులు ఎఫ్‌టీఎల్ హద్దులను మార్చినట్లు తెలుస్తోంది. అలాంటి సందర్భాల్లో ఎన్ఆర్ఎస్సీ పటాలు ఉపయోగపడతాయి. ఎన్ఆర్ఎస్సీ సంస్థ ఇప్పటికే హైడ్రా అభ్యర్థన మేరకు 56 చెరువుల పటాలను అందజేసింది. 1979-2023 ఏళ్ల మధ్య చెరువులు ఏ విధంగా ఆక్రమణకు గురయ్యాయో చిత్రాలతో సహా వివరించింది. అనేక తటాకాలు కొన్ని రోజుల్లో కనుమరుగవుతాయని చెప్పడమే వాటి ఉద్దేశం. ఆయా పటాలను మరింత పక్కాగా రూపొందించి, హద్దులను నిర్ణయించాలని తాజాగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశోధన సంస్థను కోరడం గమనార్హం. ఈ క్రమంలో ఉపగ్రహ చిత్రాల ఆధారంగా గతంలో ఉన్న చెరువులు నాలాలు గుర్తించి త్వరగా చర్యలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో చెరువుల రక్షణపై మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోబోతున్నారు.

# వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కళ్యాణ్

### వైద్యులు సూచనల మేరకు హైదరాబాద్‌కు రాక

**అమరావతి**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు.. ఫీవర్‌తోనే ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.. ఇతర కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.. అయితే, గత నాలుగు రోజులుగా వైద్యం చేయించుకుంటు-న్నా.. జ్వరం తీవ్రత తగ్గలేదు.. దగ్గు ఎక్కువగా ఉండటంతో ఇబ్బంది పడుతున్నారు పవన్ కల్యాణ్.. వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ లో వైద్య పరీక్షలు చేయించుకోనున్నారు. అందుకోసం ఈ రోజు మంగళగిరి నుంచి హైదరాబాద్ వెళ్తనున్నారు పవన్ కల్యాణ్.. కాగా, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'ఓజీ' ఈ నెల 25వ తేదీన అంటే నిన్నే ప్రేక్షకుల ముందుకు రాగా.. బాక్సాఫీస్‌పై దండయాత్ర కొనసాగిస్తోంది. ఓజీ మూవీ ఫస్ట్ డే రికార్డు కలెక్షన్లు నమోదు చేసినట్టు- చెబుతున్నారు.. ఈ మూవీ ఇండియా బాక్సాఫీస్ వద్ద మొత్తం రూ.91 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది అంటు-న్నరాయి ట్రేడ్ వర్గాలు.. బుధవారం ప్రీమియర్స్ తో పాటు- డే1 గురువారం వసూళ్లు కలుపుకుని ఓజీ రూ.91 కోట్ల నెట్ కలెక్ట్ చేసిందంటు-న్నారు.. ఇక, ఈ మూవీ సూపర్ హిట్ అంటూ పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు.. అయితే, ఓజీ ఫస్ట్ డే కలెక్షన్స్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది..

# విమర్శలతో పాపాలను కడక్కోలేరు

### ప్రజలకు అందుబాటులోకి రాని కెసిఆర్



**హైదరాబాద్,**

బిఆర్ఎస్ విమర్శలు కోటలు దాటుతున్నాయి. ఓ వైపు హరీష్ రావు, మరోవైపు కెటిఆర్ చేస్తున్న విమర్శలు గురివింద సామెతను గుర్తు చేస్తున్నాయి. బంగారు తెలంగాణ జరిగివుంటే ఇన్ని సమస్యలు మళ్లీ ఎందుకు వచ్చాయన్నది ఆలోచించాలి. ఇకపోతే కెసిఆర్ సామాన్యులకు అందుబాటులో ఉండడన్న విషయం అధికారంలో ఉన్నప్పుడే అందరికీ తెలుసు. అలాగే అధికారం కోల్పోయినా అలాగే వ్యవహరిస్తున్నారు. ఉద్యమ సమయంలో కూడా అదే ధోరణి కనబర్చారు. ఆయన నేరుగా ప్రజలను కలుసుకునే వీలు లేకుండా తన వైఖరిని ధృడపర్చుకున్నారు. అందుకే ప్రజలు ఆయనను కలవడానికి అవకాశం లేదు. ప్రజలను కలవకుండా,నేతలతో చర్చించకుండా బలమైన నేతగా ఎక్కువ కాలం మనలేరని కూడా రుజువు చేసుకున్నారు. గత పదేళ్ల ఆయన పాలనలో తనకు తానుగా నిర్మించుకున్న ఇనుపగోడల కారణంగా ప్రజల అవసరాలను గుర్తించలేక పోయారు. సమస్యలను ప్రస్తావిస్తే దాటవేతలు లేదా విమర్శలు ఎక్కువయ్యాయి. తెలంగాణ ఏర్పడ్డది మొదలు ప్రజల పక్షాలన నిలిచి పనులు చేసుకుంటూ పోతే ఇవాళ బిఆర్ఎస్ ఇంతగా ఇతర పార్టీలను విమర్శించాల్సిన అవసరం ఏర్పడేది కాదు. ప్రజలను పట్టించుకుని ఉంటే తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన నేతగా కెసిఆర్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. కానీ దాదాపు పదేళ్ల పాటు భరించారు. లాభం లేదనుకుని తీర్పు ఇచ్చారు. దీనిని బిఆర్ఎస్ నేతలు అర్థం చేసుకోవడం లేదు. తమ పదేళ్ల కాలంలో అంతా బ్రహ్మాండంగా చేశామని డప్పు కొట్టుకుంటున్నారు. అందుకే అదేపనిగా విమర్శల ద్వారా ప్రజల్లో ఉండాలని చూస్తున్నారు. వీరు గతంలోనే ప్రజలకు దగ్గరగా ఉంటే ఆ పార్టీని ప్రజలు విస్మరించేవారూ కాదు. కానీ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ఇంకా కాంగ్రెస్,టిడిపి, బిజెపిలను తిడుతూ, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతూ పోతే ఓట్లు రాలే పరిస్థితి ఇప్పుడు కూడా లేదు. ఆరుదశాబ్దాల వివక్ష కారణంగా దెబ్బతిన్న తెలంగాణ ప్రాంతానికి నూతన దిశానిర్దేశం చేయడానికి, చరిత్రలో ఒక విశిష్ట నాయకుడిగా నిలవడానికి వచ్చిన అవకాశాలను కెసిఆర్ తనకు తానుగా చేజార్చుకున్నారు. ఎందరో బలిదానాలు చేస్తే తెలంగాణ రాష్ట్రం సిద్ధించినా, ఆ విజయం తనదేనని కెసిఆర్ అన్నా ఎవరుకూడా పెద్దగా అభ్యంతరం చెప్పలేదు. ఒక ఆశయం కోసం సుదీర్ఘపోరాటం జరిపి, దాని విజయాన్ని ప్రజలంతా కెసిఆర్ చేతిలో పెట్టారు. అయితే కెసిఆర్ సిఎం అయ్యాక అధికారాన్ని సంఖ్యాబలాన్ని సుస్థిరం చేసుకోవడానికి ప్రజలకు పింఛన్లు, తాయిలాలు ఇస్తూ సాదాసీదా నాయకుడిగా మిగిలిపోయారు. ప్రజలు ఇలాంటి పందేరాలను కోరుకోలేదు. పనులు చేయాలని చూశారు. హామీలను అమలు చేసి కొత్త తెలంగాణకు తెరతీయాలని చూశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఆయన కులవృత్తులకు ఆర్థిక సాయం అందించినా అది ఓట్ల కోసం చేస్తున్న ప్రయత్నంగా నిరూపితమయ్యింది. ఓటుకునోటు పథకాలు అమలవు తున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడింది. చెరువుల పూడికతీత అంతా ఆర్భాటపు ప్రచారంగా సాగింది. మిషన్ భగీరథ కూడా అంతే. ఇలాంటి వాటి ద్వారా లబ్ది పొందాలనుకున్నప్పుడు పటిష్టంగా కార్యక్రమాలు అము చేసి ఉంటే బాగుండేది. అవేవీ చేయకుండా కేవలం కేంద్రాన్ని,ఎదుటి వారిని తిట్టడం ఇప్పుడు రాజకీయ ప్రచారంగా మారింది. విమర్శలతో ఒనగూరే ప్రయోజనం సున్నా బిఆర్ఎస్ నేతలు తెలుసుకోవాలి. కవత పార్టీ నుంచి వెళ్లడానికి, ఆమె చేస్తున్న విమర్శలకు ముందు సమాధానం చెప్పాలి. కెసిఆర్ కూడా ఫామ్‌హౌజ్ వీడి బయటకు రావాలి. తమ హయాంలో జరిగిన తప్పులను గుర్తించి చర్చించాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు.

# సీమ సమస్యలపై నాన్చివేత

### వెనకబాటుకు అందరూ బాధ్యులే




**కడప,**

సీమ ప్రజల కష్టాల కన్నీళ్లు ఈనాటివి కావు. పాలకవర్గాల దగా చరిత్రా ఇప్పటిది కాదు. నాటి పెద్ద మనుషుల ఒప్పందంలోని అంశాల అమలుతో మొదలుపెడితే, నిన్న మొన్నటి రాష్ట్ర విభజన ప్రహసనం వరకు సీమ జిల్లాలకు పాలకులు రిక్తహస్తాలనే చూపించారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రకటన కొంత ఊరటనిచ్చేదే అయినా..సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. అదే సీమ వెనకబాటును పారదోలుతుందని ఇక్కడి వారు అంటున్నారు. పలువురు నేతలు ఈ ప్రాంతం నుండి ప్రాతినిధ్యం వహించినా, ముఖ్య మంత్రులను, కేంద్ర మంత్రులను అందించినా సీమ ముఖచిత్రం మారడంలేదు. రాష్ట్ర విభజన తరువాతైనా తమ కష్టాలు తీరుతాయని, నిధుల కేటాయింపులో ప్రాధాన్యత లభిస్తుందని భావించిన ప్రజానీకానికి తీవ్ర నిరాశనే మిగిల్చింది. గత ఐదేళ్ల జగన్ పాలనలోనూ ఎలాంటి పురోగతి కనిపించలేదు. రాయలసీమలో వెనకబాటు నిర్మూలనకు గత ఐదేళ్లలో తీసుకున్న చర్యలు శూన్యం. పాలకుల వైఖరి కారణంగా నిరసన గళాలు వినిపస్తున్నాయి. విభజన తరవాత కూడా సీమకు న్యాయం జరగడం లేదన్న ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది. రాష్ట్ర జనాభాలో 30 శాతం, విస్తీర్ణంలో 40 శాతం ఉన్న సీమపై నిరసనలు పెరుగుతున్నాయి. ప్రధానంగా సాగునీటి, పారిశ్రామిక రంగం పురోగమించక పోవడం వల్ల నిరుద్యోగ యువతలో ఆందోళన పెరుగుతోంది. చంద్రబాబు, జగన్ సిఎంలుగా ఉన్నా సీమకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు సీమకోసం కొంత ప్రత్యేక శ్రద్ధ కనిపిస్తోంది. సిఎం చంద్రబాబు సీమలో పరిశ్రమల కోసం కృషి చేస్తున్నారు. గత ఐదేళ్ల కాలంలో జగన్ హయాంలో కడప ఉక్కు ఫ్యాక్టరీకి దిక్కు లేకుండా పోయింది. ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదు. నీటి వనరులకు మోక్షం దక్కడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అనంతను తాను దత్తత తీసుకున్నానని ప్రకటించిన సిఎం చంద్రబాబు, విభజన తరవాత కూడా అనంతపై ప్రత్యేక దృష్టి పెట్టానని చెప్పినా పెద్దగా ఫలితం కనిపించ లేదు. ఒకప్పటి రతనాల సీమ ఇప్పుడు నిత్య దుర్భిక్ష సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణం అన్న నిరసనలు వినిపిస్తున్నాయి. ప్రాధాన్యత సంగతి అటు ఉంచి విభజన సమయంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజి అంటూ ఇచ్చిన హామీ అమలుకూ దిక్కులేని స్థితి ఏర్పడింది. పునర్ వ్యవస్థీకరణ చట్టంలో పేర్కొన్న అనేక అంశాలు ఎప్పుడు కార్యరూపం లోకి వస్తాయో అంతుపట్టకుండా మారింది. ఎన్నికలప్పుడు పాలక వర్గాలు అరచేతిలో చూపించే స్వర్గం సామాన్య ప్రజానీకానికి ఎండమావి గానే మిగిలిపోయింది. ఊరించే నీటి ప్రాజెక్టులు ఏళ్ల తరబడి సాగుతూనే ఉన్నాయి. ప్రత్యేక ప్యాకేజీలు, అభివృద్ధి పథకాలు కాగితాలకే పరిమిత మయ్యాయి. రైతుల కడగండ్లకు అంతులేకుండా పోతోంది. ఉన్న ఊరిలో పనులు లేక, బతకడానికి మరో మార్గం లేక వలసపోతున్న వ్యథా భరిత దృశ్యాలు సీమ జిల్లాల్లో అడుగడుగునా కనిపిస్తున్నాయి. అనంత,కడప తదితర జిల్లాల నుంచి వేలాదిగా కూలీ పనులకు వసలపోతూనే ఉన్నారు.నిర్లక్ష్యంపై అడపాదడపా వామపక్షాలు ఆందోళనలు చేస్తూనే ఉన్నాయి. అప్పుడెప్పుడో ప్రారంభమైన హంద్రీ-నీవా, గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టుల ఫలితాలు ప్రజలకు ఎప్పుడందు తాయో తెలియని స్థితి. ఇప్పటికే పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసిన ఈ ప్రాజెక్టులపై మరికొంత శ్రద్ధ చూపిస్తే కొంతమేరకైనా సీమ ప్రజల జలార్తి తీరే అవకాశం ఉంది. తక్షణ ప్రాధాన్యత ఉన్న వీటిని విస్మరించారు. హడావిడిగా నిధులు కేటాయించడం పాలకుల హ్రస్వ దృష్టికి, స్వార్థ ప్రయోజనాలకు నిదర్శనంగా భావించాలి. తుంగభద్ర హెచ్ఎల్‌సి, పెన్నా-అహోబిలం, తెలుగుగంగ ప్రాజెక్టుల పట్ల వీరిది చిన్నచూపే. సీమలో ప్రవహించే చిన్నాచితకా వాగులు, వంకల్లోని నీటిని సద్వినియోగం చేయాలన్న ఆలోచనగానీ, అటువంటి ప్రతిపాదనలు గానీ రాష్ట్ర సర్కారు చేయడం లేదు.

# ఆర్థిక వృద్ధిపై మొండి బకాయిలదెబ్బ

### ఎగవేత దారుల్లో కనిపించని భయం సామాన్య ఖాతాదారులే బలిపశువులు

**ముంబయి,**

**పెద్దలు ఎగవేసిన మొత్తాల కారణంగా సామాన్యులకు గుదిబండగా మారింది. సామాన్యులు రూపాయి బాకీ ఉన్నా ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకర్లు పెద్దల అప్పులపై నోరు మెదపడం లేదు. మొండి బాకీల భారం సామాన్యులపై భారీగా పడుతోంది. వాటి నష్టాన్ని పూడ్చుకోవడానికే అన్నట్లుగా బ్యంకులు ఖాతాదారులపై ఇష్టం వచ్చినట్లుగా ఛార్జీలు వేస్తున్నారు. కొన్ని కేసుల్లో రుణగ్రహీతలను వదిలి బ్యాక్ అధికారులను బాధ్యులను చేస్తున్నారు.అక్రమ రుణాలకు సహకరించిన బ్యాంక్ అధికారులు మాత్రం ఊచలు లెక్కిస్తున్నారు. ఇలాంటి వారి భరతం పట్టే ఉపాయాలు ఆలోచించడం లేదు. తాజాగా బ్యాంకుల్లో దోపిడీ ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి.**


తాకట్టు బంగారాన్ని మాయం చేస్తున్నారు. నకిలీ బంగారంతో రుణాలు ఇప్పిస్తున్నారు. బ్యాంక్ ఖాతాల్లో ఉన్న నగదను మార్చేస్తున్నారు. ఇవి కొత్త తరహా మోసాలు బయట పడుతున్నాయి. సామాన్యుల రుణాల విషయంలో ముక్కుపిండి వసూలు చేస్తున్న బ్యాంకులు పెద్దల విషయంలో మిన్నకుంటున్నారు. ఇకపోతే ఆయా బ్యాంకులు విధిస్తున్న ఛార్జీలు చూస్తే బ్యాంక్ ఖాతా లేకపోవడమే ఉత్తమని ప్రజలు భావిస్తున్నారు. మరోవైపు పాతబకాయిల వసూలుకు సంబంధించి నిర్దుష్ట విధానం అవలంబించడం లేదు. మొండి బకాయిదారుల పేర్లను వెల్లడించాలని గతంలో సుప్రీం ఆదేశించినా ఎందుకనో ఆర్‌బిఐ ముందుకు రావడం లేదు. మొత్తంగా మొండి బకాయిల దెబ్బకు బ్యాంకుల నడ్డి విరుగుతోంది. దేశంలోని 50 అతిపెద్ద రుణ ఖాతాల మొండి బాకీల వల్ల వివిధ బ్యాంకులు దాదాపుగా రూ.2.4 లక్షల కోట్లు వదులుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ గతంలోనే విశ్లేషించింది. ఈ నివేదిక ప్రకారం యాభై కంపెనీలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బాకీలుగా మారిన మొత్తంలో 60 శాతం మేర రద్దు చేసుకోవాల్సిన దుస్తితి నెలకొంది. వీటి మొండిబకాయిలు రూ.4 లక్షల కోట్ల మేర ఉన్నాయి. 50 కంపెనీల్లో 30 శాతం అప్పులు మెటల్ రంగానివే అని గుర్తించారు. నిర్మాణ రంగం 25 శాతం, విద్యుత్ 15 శాతం చొప్పున బ్యాంకులకు నిరర్థక ఆస్తులను మిగిల్చాయి. బ్యాంకుల మొత్తం మొండి బాకీలు రూ.8 లక్షల కోట్లలో ఈ 50 కంపెనీల వాటా దాదాపుగా సగం మేర ఉన్నాయి. మొత్తం నిరర్థక ఆస్తుల్లో కనీసం సగానికి పైగా రుణాలు ఈ రంగాలివే. భారత జిడిపిలో ఇవి 5 శాతం. ఆర్థిక విలువ ఆధారితంగా ఈ రైటాఫ్ విలువను లెక్కించామని క్రిసిల్ రేటింగ్స్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు. చివరిగా తీసుకునే రైటాఫ్ విలువ, బ్యాంకుల అంచనాలు, సబ్సిడరీలు వాల్యుయేషన్, కమోడిటీతో మిళితమయ్యే రంగాల ధరల అవుట్‌లుక్‌తో ప్రభావితమై ఉంటుందని క్రిసిల్ వివరించింది. ఈ కంపెనీలన్నీ వ్యాపారంలో సమగ్రత కలిగిలేవని పేర్కొన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న బ్యాంకింగ్ రంగంలో నూతన విధానాలు అమలు చేయడంలో ఆలస్యం వల్ల బ్యాంకులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. నిర్వహణ వ్యయం పెరగడం, ప్రాజెక్టులకు తగు సమయంలో అనుమతులు లభించకపోవడం తదితర పరిణామాలు కంపెనీల చెల్లింపులపై ఒత్తిడిని పెంచాయి. ఇప్పటికే బ్యాంకులు మొండి బాకీల కింద కేటాయింపులు చేశాయని క్రిసిల్ రిపోర్టులో పేర్కొంది. తాజాగా మరో 20 శాతం పెంచాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నష్టాలను తట్టుకోవడానికి బ్యాంకులకు సరిపడ మూలధనం అవసరం ఉంటుంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి

అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందాలన్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చల్లారు. ఇటీవల హెచ్-1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయులు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్ధాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను



అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి. మొత్తానికి ఇప్పట్లో ఆర్థికరంగం కోలుకునేలా కనిపించడం లేదు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమిషన్

హైదరాబాద్,

నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ హరీశ్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీశ్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీశ్‌రావు బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# జిఎస్టీతో ముందే వచ్చిన దసరా,దీపావళి

విజయవాడ,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు- చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు- లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# డిసిసి అధ్యక్షుల నియామకంపై కసరత్తు

హైదరాబాద్,

తెలంగాణలో డీసీసీ అధ్యక్షుల నియామక పక్రియను సీరియస్‌గా ప్రారంభించడానికి ముందుగా 22 మంది పరిశీలకులను కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది. ఈ నియామక పక్రియలో జిల్లా స్థాయి బాధ్యతలు పరిశీలకులకి అప్పగించబడ్డాయి. ప్రత్యేకంగా నియమించబడిన పరిశీలకులు ప్రతి జిల్లాలో డీసీసీ అధ్యక్షుల ఎంపికపై సూపర్ పవర్స్ కలిగి ఉంటారు. దీని ద్వారా నియామక పక్రియ పూర్తిగా పారదర్శకంగా, సమగ్రంగా జరుగుతుందని పార్టీ వర్గాలు అంటున్నాయి. తెలంగాణలోని డీసీసీ అధ్యక్షుల ఎంపిక కోసం పరిశీలకులు సీరియస్‌గా కసరత్తు చేస్తున్నారు. అన్ని నియామకాలు, నియమాలు కఠినంగా పరిశీలించి, అనవసర అడ్డంకులు లేకుండా అధ్యక్షులను ఎంచుకోవడం కోసం ఈ ప్రయత్నం జరుగుతోంది. పరీక్షల తర్వాత, పరిశీలకులు జిల్లా అధ్యక్షుల ఎంపికను ముగించి, ఆఇఈఈ అధికారికంగా ప్రకటించనుంది. త్వరలోనే తెలంగాణలో ప్రతి జిల్లాకు డీసీసీ అధ్యక్షులు పూర్తి స్థాయిలో నియమించబడతారు. ఈ చర్య, కాంగ్రెస్ పార్టీలో లోకల్ లెవల్ నాయకత్వాన్ని పునర్నిర్మించడానికి, కేంద్రం , రాష్ట్ర నాయకత్వం మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి కీలకంగా ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# సత్యమెప్పుడూ కఠినమే! (ఆధ్యాత్మికం)

తిరుమల,

సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది.వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. ఎందుకంటే అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా- చేయగలిగిందేమీ ఉండదు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. ఎవరో రావాలని, ఏదో చేయాలని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్‌ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు- చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు- చేసేలా చూడాలని సూచించారు. అదే సందర్భంలో ప్రజలతో నిత్యం సంబంధాలు నెరుపుతూ ముందుడాలని అన్నారు.

# ఆగివున్న డిసిఎంను ఢీకొన్న బైక్

భర్త మృతి..భార్యకు గాయాలు

జోగులాంబగద్వాల

జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర గురువారం ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న డిసిఎంను బైక్ ఢీకొట్టడంతో బైక్‌పై వెళతున్న భర్త మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. మస్తాన్ అనే వ్యక్తి భార్యతో హైదరాబాద్ నుంచి కడపకు వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. మస్తాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడింది. ఆమెను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి నిద్రమత్తు కారణమని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అల్వాల్ నుంచి యాదగిరిగుట్ట

పరిచయం లేని యువకులు

ప్రేమ పేరుతో నయవంచన

ముగ్గు బాలికలపై అత్యాచారం

చివరకు ఫోక్సో కింద జైలుకు

హైదరాబాద్,

అసలు పరిచయమే లేని ముగ్గురు బాలికలను ప్రేమిస్తున్నామని మాయమాటలు చెప్పి.. వారిపై అత్యాచారానికి పాల్పడ్డారు ముగ్గురు యువకులు. బాలికలను హైదరాబాద్ నగరం నుంచి యాదగిరి గుట్టకు తీసుకెళ్లి అక్కడ ఓ లాడ్జ్‌లో అత్యాచారం చేశారు. హైదరాబాద్ అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు యువకులు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్‌ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై అత్యాచారం జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇక మరికొన్ని వివరాల ప్రకారం... అల్వాల్ ప్రాంతానికి చెందిన ముగ్గురు బాలికలు బతుకమ్మ ఆడటానికని తమ నివాసాల్లోంచి బయల్దేరారు. 9వ తరగతి చదువుతున్న ఈ ముగ్గురు బాలికలు కూడా ఉస్మానియా యూనివర్సిటీ పరిసర ప్రాంతాల్లోకి వచ్చారు. అక్కడున్న ఓ యువకుడు వారిపై కన్నేశాడు. వారి దగ్గరికి వెళ్లి మాట కలిపాడు. తియ్యని మాటలు మాట్లాడుతూ.. ప్రేమిస్తున్నట్లు- చెప్పాడు. ఆ లోపు మరో ఇద్దరు స్నేహితులను పిలిపించాడు. మాటల్లో పెట్టి ముగ్గురి బాలికలను యాదగిరి గుట్టకు తీసుకెళ్లారు. అక్కడ ఓ లాడ్జిలోకి తీసుకెళ్లి మైనర్లపై యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. తిరిగి వారిని హైదరాబాద్ నగరంలో వదిలిపెట్టారు. ఇంటికి చేరుకున్న బాలికలను ఎక్కడికెళ్లారని వారి తల్లిదండ్రులు నిలదీయడంతో జరిగిన ఘోరాన్ని చెప్పారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలికలకు కౌన్సిలింగ్ చేసి, అత్యాచారం జరిగినట్టు- పోలీసులు నిర్ధారించారు. అఘాయిత్యానికి పాల్పడిన నిందితులను అదుపులోకి తీసుకుని, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నిందితులను జీహెచ్‌ఎంసీ కాంట్రాక్ట్ ఉద్యోగి మధు(19), షాపింగ్ మాల్లో పనిచేసే వంశీ(22), పెట్రోల్ బంకులో పనిచేసే నీరజ్(21) గా పోలీసులు గుర్తించారు.

# నా బొందిలో ప్రాణమున్నంత వరకు అభివృద్ధి చేస్తా : స్టాలిన్

చెన్నై,

తన బొందిలో ప్రాణమున్నంతవరకూ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి దివంగత నేత కరుణానిధిని ఆదర్శంగా తీసుకుని శ్రమించడమే కాకుండా, అందరికీ అన్ని సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. గురువారం ఉదయం తన నియోజకవర్గం కొళత్తూరులో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పెరంబూరు పేపర్‌మిల్స్ రోడ్డులో రూ.8.20 కోట్లతో మురసొలి మారన్ ఉద్యానవనం పునర్నిర్మాణ పనులకు, కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.13.95 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొళత్తూరు నియోజకవర్గంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.8.65 కోట్లతో నిర్మించిన రెండు పాఠశాల భవనాలు, పునర్నించిన ఫుట్‌బాల్ మైదానాన్ని ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత జవహర్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు సహాయాలు అందజేశారు. చివరగా పెరియార్ నగర్ క్రీడామైదానంలో అనితా అఛీవర్స్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 126 మంది విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్‌టాపలు, సర్టిఫికెట్లు, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన సొంత నియోజకవర్గం కొళత్తూరులో అడుగుపెట్టగానే తనలో సంతోషం ఏర్పడుతుందని, ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆనందిస్తున్నానని చెప్పారు. రెండు గంటలపాటు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని అనితా అచీవర్స్ అకాడమీలో విద్యార్థులందరినీ చూడగానే తనలో మరింత చురుకుదనం ఆవహిస్తోందని చెప్పారు. ఈ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నవారంతా తమ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలలో మరింతగా ప్రతిభాపాటవాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ యుగంలో అంతర్జాలంలో లభించని సమాచారం అంటూ ఏదీ లేదని, అన్వేషిస్తే అన్ని వివరాలు అర్థమవుతాయన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం జట్టు ప్రకటన

### రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లకు దక్కని చోటు

అక్టోబరు నుంచి వెస్టిండీస్‌తో జరగనున్న టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలో పనిచేసిన సెలెక్షన్ కమిటీ 15 మందితో టీమ్‌ను సమకూర్చింది. కానీ, ఇందులో రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్ లేకపోవడం టీమ్‌ఇండియా ఫ్యాన్స్‌ను నిరాశకు గురిచేసింది. రాబోయే వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్ కోసం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త టీమ్‌ను ప్రకటించింది. చీఫ్ సెలెక్టర్



అజిత్ అగార్కర్ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించారు. విండీస్ జట్టుతో జరగనున్న ఈ సిరీస్‌కు శుభ్‌మన్ గిల్ నాయకత్వం వహిస్తాడు. గిల్ తొలిసారి స్వదేశంలో జరిగే టెస్టు సిరీస్‌కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. జూలైలో ఇంగ్లాండ్‌తో జరిగిన మాంచెస్టర్ టెస్ట్ సందర్భంగా కాలి బొటనవేలు గాయం నుంచి ఇంకా కోలుకోని కారణంగా వికెట్ కీపర్ రిషభ్ పంత్‌ను జట్టులోకి తీసుకోలేదు. టెస్టు జట్టులో పంత్ లేకపోవడం ఫ్యాన్స్‌ను ఆశ్చర్యానికి గురిచేసింది. పంత్ ఉంటే టీమ్‌ఇండియా కష్టాల్లో ఉంటే ఆదుకునేవాడని టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. మరోవైపు ఐపీఎల్ లో అద్భుతంగా రాణించిన బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కూడా జట్టులోకి చేర్చుకోవడంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. జట్టులో మిడిల్ ఆర్డర్ బలమైన వీరిద్దరూ లేని టీమ్‌ఇండియాను ఊహించడం కష్టమని వారి ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. 2025 ఆసియా కప్




ఫైనల్ ఆదివారం (సెప్టెంబర్ 28) దుబాయ్‌లో జరిగిన నాలుగు రోజుల తర్వాత అనగా అక్టోబర్ 2 నుండి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో సిరీస్ ఓపెనింగ్ మ్యాచ్ జరుగుతుంది. రెండవ టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది.

వెస్టిండీస్‌తో జరగనున్న ఈ టెస్టు సిరీస్‌కు బీసీసీఐ ప్రకటించిన జట్టు..

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, ఎన్ జగదీశన్.




## పాకిస్థాన్ ఆటగాళ్లపై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు

భారత్, పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ లో అతిగా ప్రవర్తించిన ఆ ఇద్దరు పాక్ క్రికెటర్స్ పై భారత్ క్రికెట్ బోర్డు చర్యలకు ఉపక్రమించింది. ఈవిషయాన్ని ఐసీసీ దృష్టికి తీసుకెళ్లింది. ఈ-మెయిల్ రూపంలో ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. పాక్ ప్లేయర్లు హారిస్ రవూఫ్, ఫర్హాన్ నుంచి లిఖితపూర్వక వివరణ కోరే అవకాశం ఉంది. వారు ఇవ్వని పక్షంలో ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ఎదుట వాదనలు వినిపించాల్సిన అవసరం ఉంది. భారత్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్ ఫర్హాన్ హాఫ్ సెంచరీ చేసిన తర్వాత గన్‌షాట్ చూపిస్తూ హావభావాలు ప్రదర్శించాడు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి చేష్టలకు పాల్పడటం విమర్శలకు దారితీసింది. తన సెలబ్రేషన్స్‌ను ఫర్హాన్ సమర్థించుకొనేందుకు ప్రయత్నించాడు. అప్పటికప్పుడు అలా సంబరాలు చేసుకున్నా..బయట ఎవరు ఏమనుకున్నా పట్టించుకోను అని వ్యాఖ్యానించాడు.



హారిస్ రవూఫ్ ఏకంగా జెట్ ఫ్లైట్‌లు కూలినట్లు 6-0 అని సైగలు చూపించాడు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌కు చెందిన ఆరు ఫైటర్ జెట్ విమానాలను తమ సైన్యం




కూల్చేసిందని పాక్ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. దానిని గుర్తు చేసేలా హారిస్ చేష్టలు ఉన్నాయనేది ప్రధాన విమర్శ. ఇక భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్‌తో వాగ్వాదానికీ దిగాడు. ఇప్పటికే రిఫరీ విషయంలో అవమానాలు ఎదుర్కొన్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్‌పై అక్కసును మాత్రం వదలట్లేదు. టీమ్‌ఇండియా సారథి సూర్యకుమార్ యాదవ్‌పై ఐసీసీకి పీసీబీ



ఫిర్యాదు చేసింది. గ్రూప్ స్టేజ్‌లో పాక్‌పై భారత్ విజయం సాధించింది. ఆ గెలుపును పహల్గాం ఉగ్రదాడి బాధితులు, భారత సైన్యానికి అంకితం ఇస్తున్నట్లు సూర్య వెల్లడించాడు. ఇప్పుడు అదే పాక్ కడుపు మంటకు కారణమైంది. సూర్య వ్యాఖ్యలు రాజకీయపరంగా ఉన్నాయంటూ ఐసీసీ దృష్టికి పీసీబీ తీసుకెళ్లింది.




## ఫైనల్‌కు 12వ సారి భారత్ !

ఆసియా కప్ 2025లో, భారతీయ జట్టు చాలా మంచి ప్రదర్శన ఇచ్చి ఫైనల్ కి వెళ్ళింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీమ్ ఇండియా 5 మ్యాచ్‌లు గెలిచి సూపర్-4 రౌండ్‌లో అధిపత్యం చూపి, సెప్టెంబర్ 28న ఫైనల్ ఆడటానికి సిద్ధంగా ఉంది. ఇది ఇండియా ఆసియా కప్‌లో 12వ ఫైనల్. ఈ టోర్నమెంట్‌లో ఇండియా చాలా బాగా ఆడింది. గ్రూప్ స్టేజ్, సూపర్-4 రౌండ్‌లో టీమ్ ప్రతి మ్యాచ్‌లో తన శక్తి చూపించింది. ఫైనల్‌లో ఇండియాకి పాకిస్థాన్‌తో సమరం ఉండవచ్చు. ఇండియా ఆసియా కప్ చరిత్రలో 11సార్లు ఫైనల్ ఆడింది, అందులో 8సార్లు గెలిచింది. 1984, 1988, 1995, 1999, 2010, 2016, 2018, 2023లో భారత




ఛాంపియన్‌గా నిలిచింది. ఈసారి ఇండియా కోసం యువ బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ అద్భుతంగా ఆడాడు. 5 ఇన్నింగ్స్‌లలో 248 పరుగులు చేశాడు. టోర్నమెంట్‌లో టాప్ స్కోరర్‌గా ఉన్నాడు. లెఫ్ట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్, రెండు మ్యాచ్‌లలో అర్ధ శతకాలు కొట్టాడు, పాకిస్థాన్‌తో సూపర్-4లో 74 పరుగులు, బంగ్లాదేశ్‌తో 75 పరుగులు చేశాడు. అభిషేక్ దూకుడు బ్యాటింగ్ టీమ్ ఇండియాని ప్రతి మ్యాచ్ లో బలమైన స్థితిలో నిలబెట్టింది. అభిషేక్ రెండు సార్లు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు కూడా గెలిచాడు. భారత్ గెలుపులో చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్




సహకారం కూడా ముఖ్యమైంది. అయన ఈ టోర్నీలో 12 వికెట్లు తీశాడు. బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో, రెండు బంతులకు రెండు వికెట్లు తీసి, ప్రతిపక్ష జట్టుని డిఫెన్స్‌లో పడేశాడు. అయన బౌలింగ్‌లో ఇండియా టీమ్‌కి చాల సార్లు ముఖ్యమైన విజయాలు అందిచింది. భారత్ ఇప్పుడు సెప్టెంబర్ 26న సూపర్-4లో ఆఖరి మ్యాచ్ శ్రీలంకతో ఆడుతుంది. ఇప్పటికే శ్రీలంక ఫైనల్ రేసు నుంచి తప్పుకుంది. కానీ ఈ మ్యాచ్ ఇండియాకి ఫైనల్ ముందు సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఈ పెర్ఫార్మెన్స్‌తో ఇండియా ఫైనల్‌లో టైటిల్‌ని కాపాడుకోడానికి సిద్ధంగా ఉంది. సెప్టెంబరు 28న ఫైనల్‌లో పాకిస్థాన్ లేదా బంగ్లాదేశ్‌తో ఏదో ఒక జట్టుతో ఆడనుంది. బంగ్లాదేశ్ దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పాకిస్థాన్‌తో తలపడనుంది. ప్రస్తుతానికి, ఆసియా కప్ సూపర్ 4 పట్టికలో పాకిస్తాన్ బంగ్లాదేశ్ కంటే ముందంజలో ఉంది, కానీ రెండు జట్లు 4 పాయింట్లతో ఉన్నాయి. నికర రన్ రేట్ మాత్రం వేరుగా ఉంది. బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ ఓడిస్తే, ఆసియా కప్ 2025లో భారతదేశం %జం% పాకిస్తాన్ మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది. ఈ సంవత్సరం దుబాయ్‌లో నాల్గోసారి మ్యాచ్‌ను చూసే అవకాశం ఉంటుంది . గాయం కారణంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చినందున, పాకిస్తాన్ కెప్టెన్ లిట్టన్ దాస్ రంగంలోకి దిగుతాడా అనేది కూడా ఆసక్తికరంగా ఉంటుంది. ఈ టోర్నమెంట్‌లో భారతదేశం యొక్క ఫామ్ ప్రశంసనీయం. ఐదు విజయాలతో, భారతదేశం అజేయంగా నిలిచింది. బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. పాకిస్తాన్ కూడా ఈ సీజన్‌లో భారతదేశం చేతిలో రెండుసార్లు ఓడిపోయింది. అందువల్ల, పాకిస్తాన్ లేదా బంగ్లాదేశ్ ఫైనల్‌కు చేరుకున్నా, భారత జట్టు విజయానికి మంచి అవకాశం ఉందని భావిస్తారు.

## ఫైనల్ ముందు టీమిండియాను వెంటాడుతున్న భయం ఏంటి?

ఆసియా కప్ 2025లో టీమిండియా అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లింది. ప్రస్తుత టీ20 ప్రపంచ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా గ్రూప్ దశలో అప్రతిహతంగా విజయాలను సాధించింది. సూపర్-4 రౌండ్‌లోనూ బలమైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ జట్లను వరుసగా ఓడించి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు బలంగా కనిపిస్తున్నా.. భారత జట్టును ఓ భయం వెంటాడుతోంది. అదే.. దారుణమైన ఫీల్డింగ్ వైఫల్యం. టీమిండియా వరుసగా 2 సూపర్-4 మ్యాచ్‌లలో చేసిన ఈ పెద్ద పొరపాటే ఫైనల్లో టైటిల్‌ను దూరం చేసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. పాకిస్తాన్ జట్టుతో జరిగిన కీలకమైన సూపర్-4 మ్యాచ్‌లో భారత ఫీల్డర్లు చూపించిన ప్రదర్శన ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. జట్టు ఏకంగా 5 క్యాచ్‌లు వదిలేసింది. అంతే కాకుండా ఓ సులవైన రనౌట్ అవకాశాన్ని కూడా కోల్పోయింది. అంటే 6 వికెట్లు తీసే అవకాశాలను వదులుకోవడం ప్రపంచ స్థాయి జట్టుగా పేరున్న భారత్ కు తగని విషయం. ఈ వైఫల్యం జట్టుపై తీవ్ర ఒత్తిడిని పెంచింది. పాకిస్థాన్‌పై చేసింది ఒక్క మ్యాచ్ పొరపాటు అనుకుంటే.. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా ఫీల్డింగ్‌లో ఎలాంటి మెరుగుదల కనిపించలేదు. ఆ మ్యాచ్‌లోనూ భారత ఆటగాళ్లు 5 క్యాచ్‌లు వదిలేశారు. ఇందులో అత్యంత విచిత్రమైన అంశం ఏమిటంటే, ఈ 5 క్యాచ్‌లలో ఏకంగా నాలుగు క్యాచ్‌లు కేవలం ఒకే బ్యాట్స్‌మెన్ సైఫ్ హసన్ ఇచ్చినవే. "క్యాచెస్ విన్ మ్యాచెస్" (క్యాచ్‌లు మ్యాచ్‌లను గెలిపిస్తాయి) అనే సూత్రం క్రికెట్‌లో అందరికీ తెలిసిందే. సూపర్-4 మ్యాచ్‌లలో తక్కువ బలమైన జట్లపై ఈ పొరపాట్లు చేసినా విజయం సాధించినప్పటికీ, ఫైనల్ వంటి కీలక మ్యాచ్‌లలో ఇలాంటి చిన్న పొరపాటు కూడా జట్టుకు భారీ నష్టాన్ని, టైటిల్‌ను కోల్పోయే ప్రమాదాన్ని కలిగించవచ్చు. ప్రపంచ స్థాయి జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్‌కు ముందు తమ ఫీల్డింగ్ లోపాలను తక్షణమే సరిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే, అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ చేరినా.. కప్పు గెలిచే అవకాశం చేజారే ప్రమాదం ఉంది. ఫైనల్‌లో టీమిండియా తమ ఫీల్డింగ్‌ను పటిష్ఠం చేసుకొని టైటిల్‌ను గెలుచుకుంటుందో లేదో వేచి చూడాలి.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తా



**వలిగొండ సెప్టెంబర్ 26 అక్షరకలం:**

కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు అంబాల నరేందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జాలుకాల్వలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ అధ్యక్షునిగా ఆయనను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఉపాధ్యక్షునిగా సామ సుమన్ రెడ్డి,యూత్ అధ్యక్షునిగా మారోజు నాగరాజు, కార్యదర్శిగా గడిగా వెంకటేశం, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా షేక్ చాంద్ పాశ,కార్యవర్గ సభ్యులుగా సిర్పంగి దానయ్య, కళ్లెం యాదగిరి,దీపక్ రెడ్డి, మద్దెల రాజు,అంబుల నరేష్,తదితరులను ఎన్నుకున్నారు.

# సిఎంఆర్ లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ కే సీతారామారావు



**సూర్యాపేట, సెప్టెంబర్ 26 అక్షర కలం/ ప్రతినిధి :**

శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంభర్ లో మిల్లర్లతో, అధికారుతో ఆయన సి ఎం ఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సి ఎం ఆర్ గడువు నవంబర్ 12 నాటికి పెంచడం జరిగిందని మిల్లర్లు అందరూ సహకరించి గడువు నాటికి సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని అలాగే మిల్లులను ఎప్పటికప్పుడు అధికారులు తనిఖీ చేస్తూ సీఎంఆర్ పూర్తి చేసే విధంగా చూడాలని ఆదేశించారు. వచ్చే సీజన్ కు సంబంధించి ప్రతి మిల్లర్ తప్పనిసరిగా బ్యాంకు గ్యారంటీ సమర్పించవలసిందిగా ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశమునకు డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము , ఏ ఎస్ ఓ శ్రీనివాస రెడ్డి,మిల్లర్లు, అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరైనారు.

# మూసి ఎగువ ప్రాంతం నుండి పెద్ద మొత్తంలో వరద వస్తున్నందున మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట సెప్టెంబర్ 26 అక్షర కలం :**

ప్రస్తుతం మూసి ఎగువ నుండి 6500 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా, కాలువలు, గేట్లు, కలుపుకొని 6870 క్యూసెక్కుల ఔట్ ఫ్లో ఉందని ,మూసి ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 645 అడుగులకు గాను ప్రస్తుతం 643.77 అడుగులు ఉందని కలెక్టర్ తెలిపారు.హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్ ల నుండి సుమారు 26000 క్యూసెక్కుల నీరు కిందికి వదిలే అవకాశాలు ఉన్నందున జిల్లాలోని మూసి నదికి శనివారం ఉదయం వరకు ప్రవాహం పెరిగే అవకాశం ఉందని, అందువల్ల శుక్రవారం రాత్రి నుండే ప్రజలు, ముఖ్యంగా మూసి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు . ప్రత్యేకించి పై నుండి ఎక్కువ మొత్తంలో నీటి ప్రవాహం వస్తే భీమారం లో లెవెల్ కాజ్ వే వద్ద రాకపోకలకు సమస్య ఏర్పడుతుందని, ఇబ్బందులు ఏర్పడతాయని, దీనిని దృష్టిలో ఉంచుకొని ఎవరు ఈ లో లెవెల్ కాజ్ వేని దాటే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు .అంతేకాక మూసీ నదిలోకి చేపలు పట్టేందుకు, బట్టలు ఉతికేందుకు, ఈత కొట్టేందుకు ఎవరు వెళ్లవద్దని,అంతేకాక లో లెవెల్ కాజ్ వే లు దాటడానికి ప్రయత్నించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మార్పీ ప్రాజెక్టు డి ఈ గా మహేష్ కుమార్



**అక్షర కలం/ ప్రతినిధి:**

ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ఇరిగేషన్ డివిజన్ 6 డివిజనల్ ఇంజనీర్ గా ఎన్ మహేష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు గతంలో మల్లెపెల్లి పెల్లి పాకల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసి అదన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆందోళన విరమించిన ఎయూ విద్యార్థులు

### ఎయూ ఘటనపై విచారణకు కమిటీ ఏర్పాటు

**విశాఖపట్నం,**

ఏయూ విద్యార్థులు నిరసన విరమించారు. జిల్లా కలెక్టర్ ప్రతినిధిగా కోపరేటివ్ సొసైటీ అధికారిణి త్రివేణి వర్సిటీకి వచ్చారు. కేజీహెచ్ సూపరింటెండెంట్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, మరొక వైద్య నిపుణుడితో కలిసి కమిటీ- వేస్తున్నట్లు- చెప్పారు. దసరా సెలవులు పూర్తయ్యేలోగా డిస్పెన్సరీకి సంబంధించి అన్నీ పూర్తి స్థాయిలో సమకూర్చేందుకు అంగీకరించారు. విద్యార్థులు 10 డిమాండ్లు తమ ముందుంచారని, వాటిని పరిశీలించి దసరా సెలవులు పూర్తయ్యేలోపు పరిష్కరిస్తామని వీసీ హామీ ఇచ్చారు. ఏయూలోని శాతవాహన వసతిగృహంలో ఉంటున్న విద్యార్థి మణికంఠ గురువారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఏయూ డిస్పెన్సరీ విభాగంలో సరైన సౌకర్యాలు లేక మృతి చెందాడని నినాదాలు చేస్తూ గత రెండు రోజులుగా ఆందోళన చేపట్టారు. పోలీసులను వెనక్కి పంపాలని.. మృతుడి కుటుంబానికి రూ.కోటి పరిహారం అందించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. శుక్రవారం అక్కడికి వచ్చిన వీసీకి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థుల మధ్య తోపులాట చోటు-చేసుకుంది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

# 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్య కేసులో రౌడీ షీటర్ నలపరాజు రాజేష్ ఏ మెంటల్ రాజేష్ మరియు పెరిక సాయి సాయి ఏ టిల్లు జీవిత ఖైది మరియు జరిమాన

### తప్పు చేస్తే ఎంతటి వారికైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు



**అక్షర కలం/ ప్రతినిధి:**

నల్లగొండ పట్టణానికి చెందిన రౌడీ షీటర్ నలపరాజు రాజేష్ ఏ మెంటల్ రాజేష్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తేది 25-04-2014 రోజున అనుముల వంశీ కృష్ణను గొడవ విషయంలో మెంటల్ రాజేష్ మరియు పెరిక సాయి తేజ లు కలిసి రాయితో కొట్టి, కత్తితో పొడిచి హత్య చేసి సంచలనం సృష్టించిన కేసులో నిందితుల పై 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ అనంతరం సరైన సాక్ష్యాలను కోర్టులు హాజరు పరచగా నేడు నిందితులకు గౌరవ న్యాయ స్థానం జీవిత ఖైదు మరియు ఒక్కొక్కరికి 10 వేలు జరిమాన విధించడం జరిగింది. "నలపరాజు రాజేష్ ఏ మెంటల్ రాజేష్ పై నల్గొండ జిల్లా మరియు రాచకొండ కమిషనరేట్ పరిధిలో హత్యలు, హత్యాయత్నాలు, ఆత్మహత్యకు ప్రేరేపించడం, సాధారణ గాయాలు, నేరపూరిత బెదిరింపులు, మోసం, రవాణా మరియు గంజాయి అమ్మకం మరియు మత విద్వేషాన్ని ప్రోత్సహించడం వంటి దారుణమైన నేరాలకు పాల్పడి పరుస్తూన్నాడని, ఇతని పై మొత్తం (20) నేరాలలో కేసులు నమోదు కాబడినాయి.వీటిలో 5 హత్య కేసులు,6 హత్యాయత్నం కేసులు, 1 ఆత్మహత్యకు ప్రేరేపించడం - మోసం చేయడం, 4 సాధారణ గాయాల కేసులు, 2 గంజాయిని కేసులు,2 మతపరమైన ప్రోత్సహించే కేసులు ఉన్నాయి. పెరిక సాయి ఏ టిల్లు పై కూడా 7 కేసులు ఉన్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదనీ జిల్లాలో ఎవరైనా రౌడీషీటర్స్ మరియు మత పరమైన విద్వేషాలు రెచ్చగొట్టే ఎవరైనా వదిలే ప్రసక్తే లేదని అన్నారు. ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తే లేదని అన్నారు. జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలకు పాల్పడితే చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని అన్నారు. ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు అందుకు ఈ రోజు శిక్ష పడిన నేరస్థులే నిదర్శనం అని హెచ్చరించారు. ఈ సందర్భంగా నిందితులకు జీవిత ఖైదీ శిక్ష పడే విధంగా కృషి చేసిన పోలీసు అధికారులను మృతునీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేస్తూ పోలీసు వ్యవస్థ మరియు న్యాయ వ్యవస్థ పై పూర్తి నమ్మకం,విశ్వాసం ఈ తీర్పుతో కలిగిందని హర్షం వ్యక్తపరిచారు.

# వాటర్ పిల్టర్ ను ప్రారంభించన ఎమ్మెల్యే కుంభం





**వలిగొండ సెప్టెంబర్ 26 అక్షరకలం:**

మండల పరిధిలోని టేకులసోమారంలో గ్రామ ప్రజల దాహార్తి తీర్చడానికి చౌటుప్పల్ లోని దివీస్ ల్యాబరేటరీ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన 14 లక్షల 13 వేల రూపాయల విలువగల రెండు వాటర్ ఫిల్టర్ల ను స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసుబా శ్రీనివాస్ రావు, చేగూరి మల్లేశం,నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బసరత్ ఖాన్ ఇళ్లల్లో ముగిసిన ఇడి సోదాలు

### ఇడి సోదాను స్వాగతించిన బండి సంజయ్

**హైదరాబాద్,**

నగరంలో లగ్జరీ కార్ల విక్రయాల డీలర్ బసరత్ ఖాన్ ఇల్లు, కార్యాలయంతో పాటు- అతని స్నేహితుల ఇళ్లలో ఈడీ సోదాలు ముగిశాయి. దాదాపు 6 గంటలకు పైగా అధికారులు సోదాలు నిర్వహించారు. ఫెమా ఉల్లంఘన కేసులో బసరత్ ఖాన్‌ను ఇప్పటికే అహ్మదాబాద్ ఈడీ అధికారులు అరెస్టు చేశారు. రాజకీయ నాయకులు, వ్యాపారులకు ఆయన లగ్జరీ కార్లు అమ్మినట్టు- ఈడీ గుర్తించింది. విదేశాల నుంచి తెచ్చిన కార్లకు పన్ను ఎగవేత ఆరోపణలతో ఈడీ సోదాలు చేపట్టింది. బసరత్ ఖాన్ ఎవరికి కార్లు విక్రయించారనే దానిపై కూడా ఈడీ అధికారులు ఆరా తీశారు. రూ.కోట్ల మేర కస్టమ్స్ మోసం కేసులో గతంలోనూ బసరత్ ఖాన్ అరెస్టయ్యారు. అక్రమ కార్ల దిగుమతులపై ఈడీ దర్యాప్తును స్వాగతిస్తున్నట్లు- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. దేశ ఖజానాకు నష్టం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విక్రేతలతోపాటు- కొనుగోలుదారుల పైనా విచారణ జరపాలన్నారు.

### కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ

అమలాపురం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పట్టణంలోని కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో ఉన్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహాలక్ష్మీదేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారితో పాటు- ఆలయాన్ని భారీగా కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.4,41,99,999 విలువైన కరెన్సీ నోట్లతో తీర్చిదిద్దారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటు-న్నారు.

# భారత్, అమెరికా వాణిజ్య చర్చలు

### పరస్పర విశ్వాసంతో అడుగులు

### పీయూష్ గోయల్ నేతృత్వంలో బృందం వెల్లడి

**న్యూఢిల్లీ**

భారత్, అమెరికాలకు మేలు చేసేలా, సాధ్యమైనంత త్వరగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదర్చుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు- కేంద్ర వాణిజ్య శాఖ వెల్లడించింది. వాణిజ్య సమస్యలపై చర్చల కోసం అమెరికాకు వెళ్లిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూశ్ గోయల్ నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అగ్రరాజ్యం సైతం భారత్‌లో తమ వ్యాపార కార్యకలాపాలను మరింత పెంచుకోవాలనే ఆలోచనను వ్యక్తం చేసినట్లు- తెలిపింది. భారత్‌తో టారిఫ్ చర్చలు గొప్పగా జరుగుతున్నాయని అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లుట్నిక్ తెలిపారు. ఇరుదేశాలు సమష్టిగా ప్రయోజనాలను గుర్తించాయన్నారు. పరస్పర ప్రయోజనకర వాణిజ్య ఒప్పందం కోసం ఇరు దేశాల చర్చలు సానుకూల దృక్పథంతో కొనసాగుతున్నా యని.. ఈ చర్చలు ఫలప్రదమై త్వరలోనే ఒప్పందం ఖరారవుతుందనే సంకేతాలు కనిపిస్తున్నట్లు- పేర్కొంది. వాణిజ్య ఒప్పందంలోని వివిధ అంశాలపై భారత ప్రతినిధి బృందం అమెరికా ప్రభుత్వంతో నిర్మాణాత్మక సమావేశాలు నిర్వహించినట్లు- వాణిజ్య శాఖ వెల్లడించింది. మరోవైపు అక్టోబరులో మలేసియా వేదికగా జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ప్రధాని మోదీ, ట్రంప్ హాజరవ్వనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. ఈ సదస్సుకు అనుబంధంగా జరగనున్న మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీలో వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన విషయాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది. ఇప్పటికే రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై ట్రంప్ 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. దానిపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ పరిణామాల వేళ ట్రంప్ తాజాగా ఫార్మా ఉత్పత్తులపై టారిఫ్‌లు విధించారు. దీంతో పరిస్థితులు మరింత గందరగోళంగా మారాయి. అమెరికాలో ఉపయోగించే జనరిక్ ఔషధాల్లో 45శాతం, బయోసిమిలర్ ఔషధాల్లో 15శాతం భారత్ సరఫరా చేసినవే. డాక్టర్ రెడ్డీస్, అరబిందో ఫార్మా, జైడస్, సన్‌ఫార్మా, గ్లాండ్ ఫార్మా వంటి సంస్థల మొత్తం ఆదాయంలో 30-50శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తున్నట్లు- గణాంకాలు చెబుతున్నాయి. ఇప్పుడు ట్రంప్ విధించిన టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌లో ఈ ఔషధాల ధరలు రెట్టింపు కానున్నాయి.

# జిఎస్టీ సంస్కరణలతో 8వేలకోట్ల లబ్ది

### శాసనసభలో బిల్లుకు ఆమోదం

### పలు బిల్లులకు సభ ఆమోదముద్ర

**అమరావతి,**

నూతనంగా చేపట్టిన జీఎస్టీ సంస్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రూ.8 వేల కోట్ల లబ్ధి చేకూరనుందని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. జీఎస్టీ లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు- వివరించారు. జీఎస్టీ సవరణ బిల్లును ఆయన శాసనసభలో ప్రవేశపెట్టగా ఆమోదం పొందింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జీఎస్టీ వంటి విప్లవాత్మక మార్పు ప్రపంచంలోనే ఎక్కడా జరగలేదని తెలిపారు. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోదీకి దక్కుతుందని పేర్కొన్నారు. శాసనసభలో ఆమోదం పొందిన 7 బిల్లులకు మండలి ఆమోదముద్ర వేసింది. సంబంధిత శాఖల మంత్రులు సభలో బిల్లులను ప్రవేశపెట్టి వాటిని ఆమోదించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ- సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల సవరణ బిల్లు-2025కు శాసన మండలి ఆమోద ముద్ర వేసింది. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల రెండో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల మూడో సవరణ బిల్లు 2025, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల నాలుగో సవరణ బిల్లు-2025, ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల సవరణ బిల్లు 2025కు శాసన మండలి ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది.పల్నాడు జిల్లా గుండ్లపల్లికి చెందిన తెదేపా కార్యకర్త తోట చంద్రయ్యను అత్యంత దారుణంగా హత్య చేశారు. అప్పట్లో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.25 లక్షలు ఆర్థిక సాయం చేయడంతో పాటు- పాడె మోశారు. రాజకీయ ప్రేరేపిత హింసకు బలైపోయిన వారికి అండగా నిలబడేందుకు ప్రభుత్వ ఉద్యోగం హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా చర్యలు తీసుకున్నాం. తోట చంద్రయ్య కుమారుడు తోట వీరాంజనేయులుకు ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించాం. సీఎంతో పాటు- మంత్రి నారా లోకేశ్ ఈ విషయంలో చొరవ చూపారు. తీవ్రవాదుల హింసకు బలైపోయిన వారికి ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర గతంలో ఉంది. అదే క్రమంలో ఇప్పుడు రాజకీయ హింసకు బలైపోయిన వారికి ఉద్యోగం ఇస్తున్నారు' అని పయ్యావుల తెలిపారు. నాలా చట్టం రద్దు చేస్తూ ఏపీ శాసనసభ నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించిన బిల్లును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ అసెంబ్లీలో ప్రవేశపెట్టగా.. సభ ఆమోదించింది. నాలా చట్టం వల్ల స్థానికంగా ఇబ్బందులు వస్తున్నాయని. భూ మార్పిడి చాలా ఇబ్బంది అవుతోందని మంత్రి తెలిపారు. దీనివల్ల పరిశ్రమల స్థాపన, స్థిరాస్తి రంగం అభివృద్ధికి ఇబ్బందులు వస్తున్నాయన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక





# ఏ సర్టిఫికెట్ సినిమాకు పిల్లాడితో ఎమ్మెల్యే మాధవి

## పలువురు నెటిజన్ల విమర్శలు

పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటించిన ఓజీ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాకు సెన్సార్ బోర్డు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. దీంతో 18 సంవత్సరాలు పైబడిన వ్యక్తులు మాత్రమే ఓజీ సినిమా చూడడానికి వీలు ఉంది. అయితే సెన్సార్ ఇచ్చిన నిబంధనలను పక్కనపెట్టి.. ఈ సినిమాకు పిల్లలను అనుమతించినట్లు తెలుస్తుంది. తాజాగా ఈ సినిమాకు జనసేన ఎమ్మెల్యే మాధవి లోకం వెళ్లగా.. అక్కడ సినిమా చూసిన అనంతరం ఓజీ చూశాను అంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టింది. అయితే ఈ పోస్ట్‌లో ఒక చిన్నపిల్లవాడు కనిపిస్తున్నాడు. దీంతో సెన్సార్ ఏ సర్టిఫికెట్ ఇచ్చిన సినిమాకు పిల్లలను ఎలా అనుమతించారంటూ అటు థియేటర్ యాజమాన్యంతో పాటు ఇటు జనసేన ఎమ్మెల్యే మాధవిని నెటిజన్లు విమర్శిస్తున్నారు. కొందరూ అయితే పిల్లలను ఏ రేటింగ్ సినిమాకు తీసుకురాకుడదని తెలియదు. నువ్వు ఒక ఎమ్మెల్యే అంటూ కామెంట్లు పెడుతున్నారు.



# సమంత వాచ్ ధర అంత ఉంటుందా..?



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ కంపెనీది..? దాని ధర ఎంత ? అంటూ గూగుల్ లో ఆరా తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్డ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది. ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది.

# గోదారి ప్రేమసంగమం

సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్ జంటగా నటిస్తున్న చిత్రం 'గోదారి గట్టుపైన'. సుభాష్‌చంద్ర దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. జగపతిబాబు కీలక పాత్రధారి. గురువారం ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ని విడుదల చేశారు. లైట్‌హౌస్‌పైకి తన ప్రేయసిని తీసుకెళ్లిన హీరో అక్కడి నుంచి గోదావరి సముద్రంలో కలిసిపోయే దృశ్యాన్ని చూపిస్తాడు. ఈ సన్నివేశంతో మొదలైన గ్లింప్స్ ఆసక్తికరంగా సాగింది. ఇదే సంగమం. ఇక్కడే గోదారి సముద్రంలో కలుస్తుంది. మంచినీరు ఉప్పునీరు వేరువేరు తత్వాలు అయినప్పటికీ రెండు ఒకటిగా కలిసిపోతున్నాయి. మనుషులు కూడా ఇలా భేదాభిప్రాయాలు లేకుండా కలిసిపోతే ఈ మతభేదాలు ఉండవు కదా' అంటూ హీరో చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. ఈ చిత్రానికి సంగీతం: నాగవంశీకృష్ణ, నిర్మాత: అభినవ్ రావు, రచన-దర్శకత్వం: సుభాష్‌చంద్ర.






# వడ చెన్నై 2పై క్లారిటీ ఇచ్చిన ధనుష్

ధనుష్-వెట్రిమారన్ కాంబినేషన్ అంటే వెంటనే గుర్తొచ్చే సినిమా వడ చెన్నై. గ్యాంగ్ స్టర్ డ్రామా నేపథ్యంలో 2018లో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఈ ఇద్దరు మరోసారి సీక్వెల్ ప్రాజెక్ట్ వడ చెన్నై 2 తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారని ఇప్పటికే వార్తలు రౌండప్ చేస్తున్నాయి. శింబుతో చేయబోతున్న సినిమా త్వరలోనే మొదలవుతుందని.. ఈ మూవీ పూర్తవగానే వడ చెన్నై 2ను సెట్స్‌పైకి తీసుకెళ్లనున్నట్టు వెట్రిమారన్ క్లారిటీ కూడా గతంలో ఇచ్చాడు. తాజాగా ధనుష్ అధికారికంగా వడ చెన్నై 2 సినిమా గురించి ప్రకటించి అభిమానుల్లో నెలకొన్న డైలమాకు చెక్ పెట్టాడు. ప్రస్తుతం ఇడ్లీ కడై ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ధనుష్. ప్రమోషనల్ ఈవెంట్‌లో సీక్వెల్ గురించి ధనుష్ మాట్లాడుతూ.. వడ చెన్నై 2 షూటింగ్ 2026లో మొదలవుతుంది. ఈ మూవీని 2027లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నామని చెప్పాడు. చాలా కాలంగా ఎదురుచూస్తున్న వడ చెన్నై 2పై తమ ఫేవరేట్ స్టార్ యాక్టర్ నుంచే స్పష్టత ఇవ్వడంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. కాగా మరి సీక్వెల్‌లో ఎవరెవరు సిల్వర్ స్క్రీన్‌పై మెరువబోతున్నారనేది ఆసక్తిగా నెలకొంది.



# షారూక్ ఖాన్‌పై పరువునష్టం కేసు

మాజీ నార్కోటిక్స్ ఆఫీసర్ సమీర్ వాంఖడే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్‌తో పాటు నటుడు షారూక్ ఖాన్‌పై ఆయన పరువు నష్టం కేసు వేశారు. ఆర్యన్ ఖాన్ డైరెక్ట్ చేసిన వెబ్‌సిరీస్‌లో నార్కోటిక్స్ ఆఫీసర్ పాత్రను తప్పుగా చూపించినట్లు ఆయన ఆరోపించారు. షారూక్‌తో పాటు రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్మెంట్ నుంచి వాంఖడే రెండు కోట్ల నష్టపరిహారాన్ని కోరాడు. తనకు వచ్చే నష్టపరిహారాన్ని టాటా మెమోరియల్ క్యాన్సర్ ఆస్పత్రికి ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆ వెబ్ సిరీస్‌లో యాంటీ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలను నెగటివ్ పాత్రలో చూపించినట్లు ఆరోపించారు. ప్రజా వ్యవస్థలపై విశ్వాసం కోల్పోయే రీతిలో ఆ సిరీస్ ఉన్నట్లు పేర్కొన్నారు. ద బాడ్స్ ఆఫ్ బాలీవుడ్ సిరీస్‌లో ఓ క్యారెక్టర్‌ను సమీర్ వాంఖడే ప్రేరణతో తీశారు. బాలీవుడ్ పార్టీ జరుగుతున్న ప్రదేశానికి వచ్చిన ఆ ఆఫీసర్ ఎవరు డ్రగ్స్ తీసుకుంటున్నారో ఆరా తీస్తాడు. సెప్టెంబర్ 18వ తేదీ నుంచి ఆ వెబ్‌సిరీస్ నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది.



# జటాధర స్వరాలు

సుధీర్‌బాబు, సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సూపర్ నాచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట్ కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తున్నారు. పౌరాణిక ఇతివృత్తాలతో గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఈ సినిమా అందివ్వబోతున్నదని మేకర్స్ చెబుతున్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కా నుంది. ఈ సందర్భంగా ఫస్ట్ ట్రాక్ 'సోల్ ఆఫ్ జటాధర'ను మేకర్స్ విడుదల చేశారు.సాంప్రదాయ సంగీతం, డివైన్ టచ్‌తో కూడిన ఈ స్వరాలు జటాధర ప్రపంచంలోకి తీసుకెళ్లాలా ఉంటాయని, ముఖ్యంగా 'ఓం నమఃశివాయ' జపం గూజ్‌బంప్స్ తెప్పిస్తుందని, సంగీత దర్శకుడు రాజీవ్‌రాజ్ స్వరపరచి, స్వయంగా ఆలపించిన ఈ ఆడియో గ్లింప్స్ అందర్నీ ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్, ఇంద్రకృష్ణ, రవిప్రకాశ్, నవీన్ నేని, రోహిత్ పాఠక్, ఝాన్సీ తదితరులు చిత్ర తారాగణం.

# భారత ఆహార సంస్థ బతుకమ్మ సంబరాలు

**నల్లగొండ సెప్టెంబర్ 26అక్షర కలం :**





ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు వైభవంగా జరుపుకునే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, మహిళల ఔన్నత్యానికి ప్రతీక అని అటువంటి పండుగ తమ సంస్థ కార్యాలయంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవడం సంతోషంగా ఉందని భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ అన్నారు.సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన , మినీ భారతదేశం గా పేరు గాంచిన భారత ఆహార సంస్థ లో ఇటువంటి కార్యక్రమాలు సుహృద్భావ వాతావరణంలో జరగడం ముదావహమన్నారు. ఈ సందర్భంగా సంస్థ ఏజీఎం (క్యూసీ) డా. రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఐక్యతకు, సామూహిక జీవన విధానానికి నిదర్శనమైన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. మహిళా ఉద్యోగులు భక్తి శ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి, ఆట పాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో సంస్థ అధికారులు సుమలత , కలైసెల్వి , బిల్లా శ్రీనివాస రావు, రవి కుమార్, కేకే షా, ఆదిమల్ల శంకర్ , రాము, మహిళా ఉద్యోగులు దివ్య , సరిత, హిమబిందు , ఝూన్సీ , గిరీష్మ, సుప్రియ , శిరీష , భవ్య , స్వాతి మరియు ప్రజా సంబంధాల విభాగం ఇంచార్జ్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# త్వరలో జరుగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల విధులను సక్రమంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట సెప్టెంబర్ 25 పక్షుల కలం :**

శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల సముదాయంలోని సమావేశ మందిరంలో త్వరలో నిర్వహించనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలకు సంబంధించి ఆర్ ఓ,ఏ ఆర్ ఓ ల ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికలు కీలకంగా, బాధ్యతాయుతంగా ఉంటాయని ప్రజల ఆకాంక్ష, నమ్మకం ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని , రిటర్నింగ్ ఆఫీసర్ కు కీలక బాధ్యతలు ఉంటాయని, ఎలక్షన్ కమిషన్ రూల్స్ ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకోవాలని, ఎలక్షన్ ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు ఆర్వో బుక్ మైంటైన్ చేయాలని, అప్డేట్ సూచనలను పాటించాలని, ఎన్నికలు చట్టబద్ధమైనందున రూల్ పొజిషన్ పాటించాలని ,అసిస్టెంట్ ఆర్వోలు సైతం బాధ్యతయుతంగా ఉండాలని అన్నారు.ఆర్వోల సూచనలను ఏ ఆర్ ఓ లకు తెలియచేయాలని ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు కలిసికట్టుగా సమిష్టి కృషితో, బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించి జిల్లాకు మంచి పేరు తేవాలని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జడ్పీ సీఈవో వి.వి అప్పారావు, డిపిఓ యాదగిరి, ఆర్వోలు, ఏఆర్వోల పాల్గొన్నారు.







# కేంద్రరాష్ట్రాల వైఫల్యంతోనే యూరియా కష్టాలు

### సీతారామాకు చింతలు తొలగించాల్సి రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు- మాదినేని రమేష్..

### రైతు సంఘం మండల కమిటీ ఎన్నిక, ముండ్ల ఏకాంబరం - వజ్జా రామారావు

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి : యూరియా కోసం ఎన్నడు లేని విధంగా రైతులు అవస్థలు పడుతున్నారని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే కారణమని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాదినేని రమేష్, బంతు రాంబాబులు విమర్శించారు. తెలంగాణ రైతు సంఘం సింగరేణి మండల మహాసభ శుక్రవారం భాగం రామనర్సయ్య భవన్ లో ముండ్ల ఏకాంబరం అధ్యక్షతన జరిగింది. ఈమహాసభకు హాజరైన జిల్లా అధ్యక్షకార్యదర్శులు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం యూరియా సబ్సీడీ తగ్గించుకునే ఎత్తుగడేలో భాగమే యూరియా కొరత అని అన్నారు. వ్యవసాయ రంగానికి సబ్సీడీలు తగ్గిస్తూ కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందని విమర్శించారు. దేశంలో 52 శాతం వ్యవసాయ రంగంపై ఆధాపడిన రైతాంగాన్ని సబ్సీడీలు ఎత్తివేస్తున్న మోడీ, 1శాతం ఉన్న తన కార్పొరేట్ మిత్రులకు రూ.16లక్షల కోట్లు సబ్సీడీ ఇచ్చిందన్నారు. రైతాంగ వ్యతిక విధానాలు అవలంభిస్తున్న ప్రధాని మోడీ రైతు వ్యతిరేక చట్టాల్కెన మూడు రైతు చట్టాలను దొడ్డిదారిన అమలుకు ప్రయత్నిస్తుందని దానిలో భాగంగా విద్యుత్ సవరణ బిల్లును పార్లమెంట్ సెలక్షన్ కమిటీకి పంపిందన్నారు. విద్యుత్ సవరణ చట్టంతో ప్రీపెయిడ్ మీటర్లు పెట్టి, నగదు బదిలీ పేరుతో విడుతల వారిగా సబ్సీడీలు ఎత్తివేస్తారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలను సస్యశ్యామలం చేసే సీతారామ ప్రాజెక్టు ను బడ్జెట్‌ను గ్రీన్ చానల్ ద్వారా రప్పించి చిత్తశుద్ధితో పూర్తి చేయాలన్నారు. ఫారెస్టు క్లియరెన్స్ త్వరతగతిన వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్ అమలను విస్మరించిందన్నారు. రూ.31 కోట్ల రుణమాఫీ చేయాల్సి ఉండగా రూ.16వేల కోట్లు రుణమాఫీ చేసి మాఫీ పూర్తి అయిందని ప్రకటించటం సిగ్గుచేటన్నారు. 40 శాతం రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. రెండు విడుదల రైతు భరోసాను ఎగవేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదన్నారు. రభీ బోనస్ ఇంతవరకు జాడలేదని, పంట పరిహారం అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. రైతాంగ సమస్యలపై రైతు సంఘం రైతులను సమీకరించి పోరాటం చేయనున్నట్లు తెలిపారు.






**రైతు సంఘం నూతనకమిటీ ఎన్నిక**

సింగరేణి మండలం తెలంగాణ రైతు సంఘం నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల అధ్యక్షులుగా ముండ్ల ఏకాంబరం, కార్యదర్శిగా వజ్జా రామారావులను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ, సహాయ కార్యదర్శి చింతనిప్పుల చలపతిరావు, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్, సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, మండల నాయకులు తలారి దేవప్రకాశ్, కరపటి సీతారాములు, పాపినేని నాగేశ్వరరావు, వల్లభినేని మురళి, బజెడ్ల గోవిందరావు, భాగం వెంకటప్పారావు, ఎస్‌కె.సైదులు, కల్తి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు నివాళి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు. పాత కలెక్టరేట్ -సమీపంలోని ఐలమ్మ విగ్రహానికి ఆమె జయంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఐ జి కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలన్నారు. ప్రజా ఉద్యమాలు లేకుండా హక్కులు సాధించబడలేదని ఆయన తెలిపారు. ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటాలు, త్యాగాలతోనే నిజాం పాలన అంతమైందని నేటి రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు పోరాటాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



### బిసి భవన్ను తక్షణం పూర్తి చేయండి-బిసి హక్కుల సాధన సమితి

ఖమ్మం: ఖమ్మం నగరంలో బిసి భవన్ నిర్మాణం అసంపూర్తి దశలో ఉందని తక్షణం దానిని పూర్తి చేయాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం బిసి హక్కుల సాధన -సమితి ప్రతినిధి బృందం ఎన్టీఆర్ సర్కిల్లో నిలిచిపోయిన బిసి భవన్ను సందర్శించింది. ఈ సందర్భంగా ధనుంజయనాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం బిసి భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి రెండుకోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. ఇప్పుడు నిధులు లేక భవన నిర్మాణం ఆగిపోయిందని ప్రస్తుత ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు. సందర్శించిన ప్రతినిధి బృందంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాటా వెంకటేశ్వరరావు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, కనకయ్య, పెనుగుర్తి వెంకటరమణాచారి, వీరయ్య, -యాకయ్య, మహేంద్ర, వెంకన్న తదితరులున్నారు.

# అక్టోబర్ 18 లోపు మద్యం షాపుల వేలంలో పాల్గొనుటకు దరఖాస్తులు సమర్పించాలి... ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ నాగేంద్ర రెడ్డి

### ఖమ్మం జిల్లాలో 116 మద్యం దుకాణాలకు

### లైసెన్స్ దరఖాస్తుల ఆహ్వానం

### ప్రతి దరఖాస్తుకు మూడు లక్షల రూపాయల నాన్ రీఫండబుల్ ఫీజు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా మద్యం షాపుల నిర్వహణకు ఆసక్తి గలవారు అక్టోబర్ 18 లోపు దరఖాస్తులు దాఖలు చేయాలని జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-27 సంవత్సరానికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 116 మద్యం షాపుల వేలం కొరకు స్వీకరించే దరఖాస్తులను అక్టోబర్ 18 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తుదారుడు మూడు లక్షల రూపాయలను డిడి / చలాన్ రూపేన చెల్లించాలని, ఈ సొమ్ము తిరిగి చెల్లించబడవని అన్నారు.దరఖాస్తుదారుడు జిల్లా మద్యపాన నిషేధ అధికారి, ఖమ్మం పేరిట డిడి తీయాలని, దరఖాస్తుతో పాటు పాన్ కార్డు, ఆధార్ కార్డు సెల్ఫ్ సర్టిఫైడ్ కాపీ, కుల ధ్రువీకరణ పత్రం జత చేయాలని, దరఖాస్తులను ఖమ్మం కొత్త కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న ఎక్సైజ్ స్టేషన్ నందు సమర్పించాలని ఆయన తెలిపారు.మద్యం షాపుల దరఖాస్తులను ఖమ్మం లోని లేక్ వ్యూ ఫంక్షన్ హాల్ నందు అక్టోబర్ 23న ఉదయం 11.00 గంటలకు డ్రా ద్వారా కేటాయించడం జరుగుతుందనిఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# సబ్ స్టేషన్ మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు ధన్యవాదాలు తెలియజేసిన రాయినిపాలెం గ్రామ ప్రజలు



### సబ్ స్టేషన్ మార్కింగ్ పనుల కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 26 అక్షర కలం**

రాయినిపాలెం గ్రామంలో కొత్తగా మంజూరు అయినటువంటి సబ్ స్టేషన్ కు గురువారం విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్ కు మార్కింగ్ పనులు ప్రారంభించారు. సబ్టేషన్ మార్కింగ్ పనుల కార్యక్రమంలో మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్,నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపినర్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్,లు పాల్గొని మాట్లాడుతూ రాయినిపాలెం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు కావడం చాలా సంతోషకరమైన విషయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి రాయినిపాలెం గ్రామ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటామని గ్రామ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.గ్రామంలో ఏ సమస్య అయినా ఉందని చెప్పగానే ఎమ్మెల్యే బిఎల్ఆర్ పరిష్కారం చూపుతున్నారని ,మిర్యాలగూడ నియోజకవర్గంలో రాయిని పాలెం గ్రామానికి ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు ఎన్నో సంక్షేమ పథకాలు అందించారు అని అన్నారు.మరికొద్ది నెలలో సబ్ స్టేషన్ తొందరగా పూర్తిచేసి రాయినిపాలెం గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా తొందరగా పూర్తి చేయాలని రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే చొరవ తీసుకొని కరెంటు డిపార్ట్మెంట్ అధికారులు తొందరగా పూర్తి చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు రూరల్ ఏఈ ,లైన్మెన్,విద్యుత్తు అధికారులు,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల రాయినిపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు .

# చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలి

**వలిగొండ సెప్టెంబర్ 26 అక్షరకలం:**

వీరనారి తెలంగాణ సాయుధపోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ 130 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐలమ్మ విగ్రహాన్ని ఆయన శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడుతూ ఐలమ్మ బహుజనులకు ఐలమ్మ చేసిన పోరాటాలు మరువలేనివని,భూమి కోసం భుక్తి కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన వీర వనిత ఐలమ్మ అని,ఆమె ఆశయాలను కొనసాగించాలని అన్నారు. స్థానిక శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి సందర్భముగా ఏర్పాటుచేసిన శ్రీ దుర్గా మాత మందిరం వద్ద అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసుబా శ్రీనివాస్ రావు,వాకిటి పద్మా అనంతరెడ్డి,బడుగు సత్యనారాయణ,పాశం సత్తిరెడ్డి,గూడూరు శివాశాంత్ రెడ్డి,తుమ్మల యూగందర్ రెడ్డి, చేగూరి మల్లేశం,గుర్రం లక్మా రెడ్డి,కందాల రామకృష్ణా రెడ్డి, భాతరాజు ఉమా బాల నర్సింహా,బత్తిని సహదేవ తదితరులు పాల్గొన్నారు.



# దొరల గుండెల్లో బడబాగ్ని ఐలమ్మ..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



"ఈ భూమినాది పండించిన పంట నాది%ొ% తీసుకెళ్లడానికి దొరెవ్వడు%ొ%నా ప్రాణం పోయాకే ఈపంట, భూమి దక్కించుకోగలరు" అంటూ మాటల్ని తూటాలుగా మల్చి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన వీరనారి చిట్యాల ఐలమ్మ. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మడమతిప్పని పోరాట యోధురాలు. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో పేద కుటుంబంలో ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26న జన్మించింది. ఆమెకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు సంతానం. రజక కులవృత్తినే జీవనాధారంగా చేసుకుని బతికేది. 1940–44 కాలంలో విసునూర్ దేశ్‌ముఖ్, రజాకార్ల అరాచకాలు పెట్రేగిపోయాయి. అణచివేతకు గురవుతున్న కులాలవారు దొరా అని పిలువకపోతే అగ్రకులాల్లో ఉన్న రాక్షస ప్రవృత్తి అనేక పీడన రూపాల్లో బయటకు వచ్చేది. తమను దొరా అని పిలువని స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు.ఇలాంటి దారుణ పరిస్థితులపై ఐలమ్మ ఎర్రజెండా పట్టి ఎదురు తిరిగింది. మల్లంపల్లి భూస్వామి కొండలరావుకు పాలకుర్తిలో నలభై ఎకరాల భూమి ఉండగా ఐలమ్మ కౌలుకు తీసుకుని అందులో నాలుగెకరాలు సాగుచేసింది. పాలకుర్తి పట్వారీ వీరమనేని శేషగిరిరావుకు ఐలమ్మ కుటుంబానికి విరోధం ఏర్పడింది. ఆ కాలంలోనే జీడి సోమనర్సయ్య నాయకత్వంలో ఆంధ్రమహాసభ ఏర్పడింది.

ఐలమ్మ ఆ సంఘంలో సభ్యురాలు. పాలకుర్తి పట్వారీ శేషగిరిరావు ఐలమ్మను కుటుంబంతో వచ్చి తన పొలంలో పనిచేయాలని ఒత్తిడి చేయడంతో పనిచేయడానికి నిరాకరించింది. పాలకుర్తి పట్వారీ పప్పులుడకపోవడంతో అయిలమ్మ కుటుంబం కమ్యూనిస్టుల్లో చేరిందని విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రాంచంద్రారెడ్డికి ఫిర్యాదు చేశాడు. దీంతో వారిపై మోపిన కేసులో అగ్ర నాయకులతో పాటు ఐలమ్మ కుటుంబాన్ని కూడా ఇరికించారు. అయినప్పటికీ న్యాయస్థానంలో తీర్పు దేశ్‌ముఖ్‌కు వ్యతిరేకంగా వచ్చింది. అయిలమ్మ కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతీస్తే సంఘం పట్టు కోల్పోతుందని భావించిన దేశ్‌ముఖ్ పట్వారిని పిలిపించుకొని, ఐలమ్మ కౌలుకు తీసుకున్న భూమిని తన పేరున రాయించుకున్నాడు. భూమి తనదని, పండించిన ధాన్యం తనదేనని పంటను కోసుకురమ్మని వందమందిని దేశ్‌ముఖ్ పంపాడు. దీంతో గుండాలకు ఎదురు తిరిగిన ఆంధ్రమహాసభ కార్యకర్తలు వరిని కోసి, వరికట్టలు కొట్టి ధాన్యాన్ని ఐలమ్మ ఇంటికి చేర్చారు. భీంరెడ్డి నరసింహారెడ్డి, ఆరుట్ల రాంచంద్రారెడ్డి, చకిలం యాదగిరి లాంటి కమ్యూనిస్టు నాయకులు ధాన్యపు బస్తాలను భుజాలపై మోసారు. తీవ్ర ఆగ్రహం చెందిన దేశ్‌ముఖ్ తన మనుషులను పంపి ఐలమ్మ ఇంటిని కూడా తగులబెట్టించాడు. వారు ధనాన్ని, ధాన్యాన్ని ఎత్తుకెళ్లారు. ఐలమ్మ కూతురు సోమ నర్సమ్మపై లైంగికదాడికి పాల్పడ్డారు. దీంతో ఐలమ్మ కుమారులు ముగ్గురు పాలకుర్తి పట్వారీ ఇంటిని కూల్చి అదే స్థలంలో మొక్కజొన్న పంటను పండించారు. అనేక రకాలుగా నష్టపోయినప్పటికీ అయిలమ్మ కుటుంబం ఎర్రజెండాను వీడలేదు.'ఈ దొరగాడు ఇంతకంటే నన్ను ఏవిధంగా నష్టపెట్టగలడు' అని తనలో తాను ప్రశ్నించుకుంది. 'దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలిబండ చేతబూని గూండాలను తరిమి కొట్టింది. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని, అలాగే తొంభై ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. ఆ తర్వాత సాయుధ పోరాటం విజయవంతమై పది లక్షల ఎకరాల భూపంపకం కూడా జరిగింది.ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన ఐలమ్మ సెప్టెంబర్ 10, 1985న అనారోగ్యంతో మరణించింది. పాలకుర్తిలో ఐలమ్మ స్మారక స్థూపం, స్మారక భవనాన్ని సీపీఐ(ఎం) నిర్మించింది. ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలి. ఆమె జీవితాన్ని, చరిత్రను ప్రతిఒక్కరూ అధ్యయనం చేయాలి.

**(నేడు ఐలమ్మ 130వ జయంతి)..**

## నైబర్ గ్రూప్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



అభద్రాచలం/ భద్రాచలం

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ ఆడబిడ్డలంతా సంబరంగా జరుపుకునే ఘనమైన వేడుకప్రకృతిని ఆరాధిస్తూ సాగే పూల పండగ ప్రపంచమంతా పూలతో దేవుడిని పూజిస్తే పూలనే దైవంగా కొలిచే ఏకైక పండుగ బతుకమ్మ పండుగ భద్రాచలం సాయిబాబా గుడి సెంటర్ దగ్గర మహిళా నైబర్ గ్రూప్ భద్రాచలం ఆధ్వర్యంలో అంగరక వైభవంగా ఐదవ రోజు బతుకమ్మ పండుగ నిర్వహించారు. రకరకాల రంగు పూలతో బతుకమ్మని పేర్చి పిల్లలు పెద్దలు ఒక్కటై చిత్తుచిత్తుల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ అంటూ ఆట పాటలతో సందడి చేశారు.ఇది ఆడబిడ్డల అడ్డ భద్రాద్రి గడ్డ అంటూ పూలపండగని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాండవుల కళావతి. ఆకునూరి అమ్మాజీ. చంద్రకళ. సాయి లత. జయంతి. విజయ. నాగమణి. రమాదేవి.ఉమామహేశ్వరి.సత్యమ్మ. సింధు. లోహిత మరియు మరి కొంతమంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ముందుండాలి.. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



అక్షరకలం/ భద్రాచలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాచలంఎంపీడీవోకార్యాలయంనందుశు క్రవారంనాడుముస్లింమైనారిటీలకుకుట్టుమిషన్లపంపిణీకార్యక్రమం జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్తెల్లంవెంకట్రావు పాల్గొన్నార ు.మహిళలు ఆర్థికంగా ముందుండాలని ముఖ్య ఉద్దేశంతో రాష్ట్రప్రభుత్వంము స్లింమైనారిటీలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసి టైలరింగ్ షాపులుఏర్పాటుచేసుకు నిఆర్థికఅభివృద్ధిచెందాలనిఉద్దేశంతోకుట్టుమిషన్లుస్థానికఎమ్మెల్యేడాక్టర్తెల్ల ంవెంకట్రావు చేతులమీదుగాపంపిణీచేయడం జరిగింది.ఈకార్యక్రమంల ోకుట్టుమిషన్ల లబ్ధిదారులు. భద్రాచలం ఎండిఓ. గ్రామపంచాయతీఈవో. కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తల ుఅభిమానలు మైనారిటీనాయకులుతదితరులుపాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ యువతలో నిస్వార్థ సేవ, క్రమశిక్షణ ను నేర్పిస్తుంది:

### ఉపకులపతి డాక్టర్ పి.వి. నంద కుమార్ రెడ్డి:

హైదరాబాద్: సెప్టెంబర్ 26, ( అక్షర కలం) : ఎన్ఎస్ఎస్

యువతలో నిస్వార్థ సేవ, క్రమశిక్షణను నేర్పిస్తుంది అని కాళోజీ నారాయణరావు యునివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఉపకులపతి డాక్టర్ పి.వి. నంద కుమార్ రెడ్డి పేర్కొన్నారు. హంస హోమియోపతి కాలేజిలో జరిగిన ఎన్ఎస్ఎస్ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ, హంస కళాశాలలో ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్న డైరెక్టర్లను, మరియు అధ్యాపకులను ఆయన సభా ముఖంగా అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన అభ్యర్థన మేరకు, త్వరలో జరగబోవు అంతర్ వైద్య కళాశాలల క్రీడా పోటిల నిర్వహణ కోసం తక్షణమే 20 లక్షలు మంజూరి చేసినట్లు ప్రకటన చేశారు. అనంతరం విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, మరియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ మల్లేశ్ మాట్లాడుతూ,



విద్యార్థుల ప్రదర్శనలను కొనియాడారు. ముఖ్యంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, మరియు సామాజిక సమస్యలైన మాధక ద్రవ్యాల దుర్వినియోగం, ఆడ శిశువుల హత్యలపై ప్రదర్శించిన నాటికలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం కళాశాల ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ ఉమేశ్ అక్కలదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ నూర్ సాహేర్ ఖాన్, మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫిసర్ డాక్టర్ శ్రీనివాస్ బాబు కత్తి మాట్లాడుతూ,తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గర్వ కారణం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సామాజిక కార్యక్రమా లను మరింత ప్రోత్సహిస్తామని డాక్టర్ శ్రీనివాస్ బాబు కత్తి పేర్కొన్నారు.



## నందికొండ మున్సిపాలిటీ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి.



నాగార్జునసాగర్. సెప్టెంబర్ 25 అక్షర కలం :

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ లో శుక్రవారం నాడు చాకలి ఐలమ్మ 131 వ జయంతి ఉత్సవాన్ని కమిషనర్ చింతా వేణు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివ్వాలర్పించారు, జయంతి సందర్భంగా కమిషనర్ వేణు మాట్లాడుతూ తెలంగాణా గడ్డ మీద భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం అణుగారిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం ప్రజలలో చైతన్యం నింపి స్ఫూర్తిని రగిలించిన గొప్ప ఆదర్శమూర్తి అని అందరు ఆమె స్ఫూర్తి తో ఆమె అడుగుజాడలలో నడవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ చింతా వేణు తో పాటు పెద్దవూర రెవిన్యూ ఇన్స్పెక్టర్ దండ శ్రీనివాసరెడ్డి, ఉద్యమకారులు హిరేకార్ రమేష్ జీ,సపావత్ చంద్రమౌళి నాయక్ , రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం మహిళ కార్యదర్శి కాయతి జానకి రెడ్డి , మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ గారి విగ్రహావిష్కరణ



చౌటుప్పల్, సెప్టెంబర్ 26 అక్షర కలం :

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి కామెంట్స్... వెనుకబడిన కులానికి చెందిన మహిళ అయి ఉండి భూమి కొరకు, భుక్తి కొరకు ఆమె చేసిన పోరాటం గొప్పది ఆ రోజుల్లో పేదల పక్షాన పోరాటం చేయడం గొప్ప విషయం చాకలి ఐలమ్మ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పనిచేసినప్పుడే సమాజంలో పేదరికం ఉండదు కులం మతం గొప్పది కాదు, గొప్ప కులం లో పుట్టినంత మాత్రాన గొప్ప వ్యక్తులు కారు వ్యక్తిత్వాన్ని బట్టి గొప్పవాళ్లు అవుతారు కులాన్ని బట్టి కాదు అందరినీ ఆదరించి అందరి బాగోగులు చూస్తూ పేదవారి అభ్యున్నతి కోసం పోరాడేవాళ్లే చరిత్రలో నిలిచిపోతారు రాజకీయ నాయకులు చాకలి ఐలమ్మ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పనిచేయాలి ఐలమ్మ గారి స్ఫూర్తితో రెయింబవుళ్ళు కష్టపడి మునుగోడు నియోజకవ ర్గంను రాష్ట్రం లోనే అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తా అన్నారు.



## వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకం.....



### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. స్థానిక వైరా రోడ్డులోని ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం జిల్లా వెనక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమాజంలోని అసమానత్వానికి ఎదురొడ్డి నిర్భయంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని, జమీందార్ల పాలనలో వెట్టిచాకిరికి వ్యతిరేకంగా అనేక సంఘాలలో ఆమె స్ఫూర్తి నింపారని అన్నారు. చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూ, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు.సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. చాకలి ఐలమ్మ కు గుర్తింపు అందించడంలో భాగంగా కోఠిలోని మహిళ యూనివర్సిటీకి ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరు పెట్టిందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అటువంటి వీర వనితను స్మరించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద ప్రజల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి తీసుకొని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి జి. జ్యోతి, కార్పొరేటర్ 43వ డివిజన్ క్లైమేట్, రజక కులసంఘ నాయకులు, బిసి కుల సంఘ నాయకులు బొడ్డు ఉపేందర్, జక్కుల వెంకటరమణ, కనతాల నరసింహారావు, తుపాకుల ఎర్రగొండ స్వామి,గజ్జల్ల వెంకన్న, పడిగల కృష్ణవేణి, కృష్ణారావు, రేగళ్ల సీతారాములు, సత్తెనపల్లి శ్రీను, అన్నారపు వెంకటేశ్వర్లు, బాసటి హనుమంతరావు, మాచర్ల వేలాద్రి, మేకల సుగుణ రావు, అమర గాని వెంకటేశ్వర్లు, కూరాకుల నాగభూషణం, పేల్లూరి విజయకుమార్, కత్తి నెహ్రూ గౌడ్, దుప్పటి నగేష్, కూరాకుల నాగభూషణం, భూక్య జ్యోతి, మల్లపు సోమరాజు, దుంపటి నగేష్, మాచర్ల వేలాద్రి, బీరెల్లి సీతారాములు, దొనకొండ ముత్తయ్య, వట్టి కోట అప్పారావు, పగిళ్ల బుచ్చిబాబు, ఆరి ప్రసాద్, నెల్లుట్ల వెంకన్న, కాకులారం నరసింహారావు, అధికారులు, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, ఖమ్మం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయం సిబ్బంది, వసతిగృహ సంక్షేమ అధికారులు రజక సంఘ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురు కానిస్టేబుళ్లకు హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి ..- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ సెప్టెంబర్ 26 అక్షర కలం:

జిల్లాలో ఆర్మ్‌డ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఐదుగురుకి కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ గారు పట్టీలు అందజేసి శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడుతూ పదవితో పాటు బాధ్యతలు కూడా పెరుగుతాయని తమకి అప్పగించిన విధులు క్రమ శిక్షణతో, బాధ్యతగా పని చేయాలనీ జిల్లా ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాసులు,ఆర్.ఐలు సంతోష్, శ్రీను తదితరులున్నారు.



# జిపి కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

### పండగపూట పస్తులతో ఉంచొద్దు.

### వేతనాలు ఇవ్వకపోతే సమ్మెలోకి వెళ్తాం

### సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ.



**నల్లగొండ సెప్టెంబర్ 26 అక్షర కలం :**

శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులకు మూడు నెలల వేతన బకాయిలు విడుదల చేయాలని యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిపిఓ ధర్నా వద్దకు వచ్చి హామీ ఇచ్చారు. ఈ ధర్నా నుద్దేశించి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండుగలు వస్తున్నాయని ఇప్పటికే మూడు నెలల వితనాలు పెండింగ్ లో ఉన్నాయని మళ్లీ ఇప్పుడు సెప్టెంబర్ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కార్మికుల వేతనాలు పెంచుతామని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తాం అని చెప్పిన నాయకులు హామీలు విస్మరించి పోరాడితే పెండింగ్ వేతనాలు ఇచ్చే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా దీపావళి పండుగలు వస్తున్నాయని ఇప్పటికే కార్మికులు కుటుంబాలు గడవడం కోసం అప్పులు చేశారని ఈ పరిస్థితుల్లో వేతనాలు ఇవ్వకపోతే పస్తులతో ఉండాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సెలవుల పేరుతో కోత పెట్టకుండా వేతనాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ ను కాకుండా జిపి లోని జనరల్ ఫండ్ నుండి కార్మికులకు వేతనాలు ఇస్తూ వేతనాల కోసం వచ్చిన బడ్జెట్ ను ఇతర అవసరాలకు గతంలో వాడారని ఇప్పుడు అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.జనరల్ ఫండ్ నుండి కార్యదర్శులు ఖర్చు పెట్టుకోవాలంటే ఎస్ టి వో లో ఫ్రీజింగ్ అవుతుందని కార్మికుల వేతనాలు అంటే త్వరగా వస్తాయని ఈ రకమైన తంతు నడుపుతున్నారని అన్నారు.కార్మికులు మూడు నెలలుగా అప్పులు అప్పులు చేసి ఆర్థిక సమస్యలతో కుటుంబాలు గడవక అర్థాలతో అలమటిస్తూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం గుడ్డి గుర్రం పండ్లు తోముతుందా అని ప్రశ్నించారు.ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్స్ తో పాటు ఇతర పార్ట్ టైం వర్కర్స్ కూడా వేతనాలు ఇవ్వాలని అన్నారు. లేకపోతే పనులు బంద్ పెట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పొన్న అంజయ్య, నాయకులు పగిడిమరి సర్వయ్య,ఎండి జహీర్,ఎర్ర అరుణ, ఏర్పుల సైదులు, కంచర్ల జానయ్య, కొండేటి నరసయ్య, అలివేలు, సైదులు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ పోరాట బాటలోనే నడవాలి : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల :అక్షర కలం, ప్రతినిధి**

దొరల పెత్తందారి తనాన్ని ఎదిరించి పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలోని చాకలి ఐలమ్మ జయంతి ని పురస్కరించుకొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ప్రజల తెగువ ను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత అని, తెలంగాణ ప్రజలు చాకలి ఐలమ్మ పోరాట బాటలోనే నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనారు.

# సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన

**హుస్నాబాద్, సెప్టెంబర్ 26 అక్షరకలం :**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై సిద్దిపేట జిల్లా కోర్టుకు చెందిన ఇద్దరు న్యాయవాదులు సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయడాన్నీ తీవ్రంగా ఖండించారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న ప్రధాన న్యాయమూర్తిని శునకంతో పోల్చడం దారుణమన్నారు. వెంటనే ఆ న్యాయవాదులను సిద్దిపేట బార్ అసోసియేషన్ తో పాటు న్యాయవాద సభ్యత్వాన్ని కూడా శాశ్వతంగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలోజేరిపోతుల కిరణ్ కుమార్ కొంకటి శ్రీనివాస్ కొమ్ముల రమేష్ బానోతు శ్రీనివాస్ నాయక్ సబ్బాని శ్రీదేవి జేరిపోతుల రవీందర్ బోయిన శ్రీశైలం సుంకే రాజశేఖర్ బోయిని సదన్ మహారాజ్ సిక్క ప్రదీప్ చింతకింది భాస్కర్ బత్తుల అరుణ్ తేజ్ పి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం



**జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట సెప్టెంబర్ 26 అక్షర కలం :**



శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలో ని సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 130 వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి విషమ పరిస్థితులలో వెనుకబాటు వర్గాల వారికి న్యాయం జరగాలని కసితో ముందుకు సాగి చాకలి ఐలమ్మ పోరాటం చేశారని, ఆమె ఆకాంక్ష మేరకు సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఒక వ్యవస్థను అందరు కలిసి ముందుకు తీసుకువెలితే ఆ ఫలితాలు సమాజానికి, దేశానికి, జిల్లాల అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. తెలంగాణలో రైతాంగ పోరాటంలో భాగంగా, అన్యాయానికి, వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని,ఆమె త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరానికి దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. వారి బాటలో నడుస్తూ , విద్య, వైద్యం అందించాలని వారిని స్ఫూర్తిగా తీసుకొని పది మందికి సహాయం చేయాలని అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ కే. సీతారామరావు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట పఠిమతో తప్పును ఎదిరించే ధైర్యశాలిగా, ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడే ఎదుర్కొనే శక్తిగా ఎందరికో ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహ, డీఈవో అశోక్, డిపిఓ యాదగిరి, ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ , ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండట్స్, టీఎన్జీవోస్ జిల్లా సెక్రటరీ దున్న శ్యామ్, బీసీ సంఘం నాయకులు పద్మ, సైదులు, సత్యనారాయణ పిళ్ళై, చల్లమల్ల నరసింహ, సిబ్బంది కార్యక్రమానికి హాజరయ్యారు.

# నమ్మించి నకిలీ బంగారం అంట కడుతున్న అపరిచిత నిందితులు..






**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఈ ఫోటోలో కనిపిస్తున్న నిందుతులు నగరంలో తిరుగుతూ.. దొరికిన బంగారు బిస్కెట్ తక్కువ ధరకే ఇస్తామంటూ నమ్మబలికి నకిలీ బంగారంతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ మోహన్ బాబు తెలిపారు. పథకం ప్రకారం ఓ అపరిచిత మహిళ ముందు వెళ్తూ ఆమె చేతిలోని ప్యాకెట్ జారవిడిచి ఆపై ఆమే ప్యాకెట్ తెరిచి బంగారు బిస్కెట్ దొరికిందని చెబుతుండగా మరో వ్యక్తి వచ్చి బంగారు బిస్కెట్ విలువ లక్షల్లో ఉంటుందని నమ్మిస్తారని, ఇదంతా నిజమేనని నమ్మిన ఓ మహిళ తన వద్ద ఉన్న రెండు తులాల బంగారు గొలుసు, రూ.10వేల నగదును అపరిచిత మహిళకు ఇవ్వడమే కాక మిగతా నగదు తెచ్చి ఇస్తానని చెప్పి మోస పోయిందని, ఇందుకు సంబంధించి బాధితురాలు చేసిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఫోటోలోని నిందుతులు ఎక్కడైన కనిపిస్తే ఖమ్మం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సెల్ నెంబర్ 8712659115, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ఎంపీడీవో బదిలీ రద్దు ?

**మంగపేట సెప్టెంబర్ 26 ( అక్షర కలం ) :**

పది రోజుల క్రితం బదిలీ అయిన మంగపేట ఎంపీడీఓ బి.బద్రు నాయక్ బదిలీ రద్దు అయినట్లు విశ్వసనీయ సమాచారం. మంగపేట ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న బి. బద్రు నాయక్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ( డీఆర్డీఏ ) కు అటాచ్ చేస్తూ, మంగపేట ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న పి. శ్రీనివాస్ ను మంగపేట ఇన్చార్జి ఎంపీడీవో గా నియమిస్తూ జడ్పీ సీఈఓ పది రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే బి. బద్రు నాయక్ బదిలీని రద్దు చేస్తూ మళ్లీ మంగపేట ఎంపీడీవో గా నియమించనున్నట్లు, శనివారం మంగపేట ఎంపీడీవో గా బి.బద్రు నాయక్ తిరిగి బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం. కాగా త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతోనే బద్రు నాయక్ ను మంగపేట ఎంపీడీవోగా మరో మారు నియమించనున్నట్లు ప్రచారం జరుగుతుంది.

# మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు

**మంగపేట, సెప్టెంబర్ 26 ( అక్షర కలం ) :**

మండల కేంద్రమైన మంగపేటలోని శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న ఉమా దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఐదవ రోజైన శుక్రవారం మహాలక్ష్మి దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం అమ్మవారిని మహాలక్ష్మి దేవి రూపంలో అత్యంత వైభవంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారిని యాభై, వంద, రెండు వందలు, ఐదు వందల రూపాయల నోట్లతో మహాలక్ష్మి దేవి అవతారంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో పూజలు నిర్వహించిన అర్చకులు విస్సావజ్జుల నరేష్ శర్మ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కోలగట్ల నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.



# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను హైదరాబాద్ పాత నగరం ఉప్పుగూడకు చెందిన శ్రీచిత్రగుప్త ఆలయ కమిటీ ప్రముఖులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆలయ అర్చకులు రంగాచారి, కమిటీ సభ్యులు సీ.నితీష్,సీ.రాకేష్,ఎన్.ప్రణీత్,నీ.సాయి హర్షిత్,కే.రాజు తదితరులు ఎంపీ రవిచంద్రను బీఆర్ఎస్ నాయకుడు జేన్నాయికోడే జగన్మోహన్ ఆధ్వర్యాన కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు దసరా సందర్భంగా అక్టోబర్ 2వతేదీన తమ ఆలయంలో జరిగే దేవీ నవరాత్రోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఎంపీ వద్దిరాజును ఆహ్వానించారు.

# తెలంగాణకె "వీరవనిత చాకలి ఐలమ్మ"- రజక సంఘం నేత "రేగళ్ల మంగయ్య"



**అక్షర కలం/ కారేపల్లి:**


సింగరేణి, మండలం, విశ్వనాథపల్లిలో. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు. కామ్రేడ్. చాకలి, ఐలమ్మ జయంతి.సందర్భంగా ముందుగా నివాళ్లు అర్పించి ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా నాయకులు రేగళ్ల మంగయ్య మాట్లాడుతూ దొరల గడియలను బద్దలు కొట్టి ఎట్టి చాకిరీ విముక్తి కొరకు పోరాడిన వీర వనిత కామ్రేడ్ చాకలి ఐలమ్మ ను తెలంగాణ కె ఆదర్శవంతురాలు తీసుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు..రేగళ్ల, కనతా లా.ఉపేందర్, దాసరి వెంకటేశ్వర్లు, బెల్లంకొండ సత్యం. బెల్లంకొండ ఎలాద్రి, యాడారి.వెంకన్న. బెల్లంకొండ రాములు.తదితరులు.పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దాం... కెచ్చల. రంగారెడ్డి,

**అక్షర కలం/ భద్రాచలం**

జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులుకెచ్చల. రంగారెడ్డిపిలుపునిచ్చారు.భద్రాచలం లోని పార్టీ కార్యాలయంలో దీనికి సంబంధించినకరపత్రాలనుఆవిష్కరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే పద్దెనిమిది వందల డెభై మూడు సెప్టెంబర్ ఇరవై నాలుగు న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసిఅంటరానితనంపోవాలని దేశంలో కుల నిర్మూలనజరగాలని పోరాడాడు అని అన్నారు.



మనదేశం ఎంతోఅభివృద్ధిఅయినదిఅనిఅ నుకున్నానాటికికులభావనలుకొనసాగుతున్నాయిఅన్నారు. కులఅణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటిపాలకులు ముఖ్యంగా బీజేపీనాయకత్వంలోమోడీ ప్రభుత్వంకొనసాగిస్తుందనిఅన్నారు.కులాలను,మతాలనుప్రోత్సహించిఅధికారాన్నికాపాడుకుంటున్నారని,నిజమైనప్రజాసమస్యలనుపరిష్కరించలేకపోతున్నారనివిమర్శించారు.కనుకప్రజలుజ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగాపోరాడాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపందా) జిల్లా నాయకులు ఆర్. మధుసూదన్ రెడ్డి, డివిజన్ నాయకులు దాసరి సాయన్న మునిగల. శివప్రశాంత్, భాస్కర్, మహేశ్వరి, కుమారి, కృష్ణవేణి, రమాదేవి, షకీరా పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలి...

## దేశ ప్రధాని నరేంద్ర మోడీకి అరుణమ్మకు కృతజ్ఞతలు ?

**– బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రవీణ్ కుమార్ రెడ్డి.**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సయ్యద్, సెప్టెంబర్ 26,( అక్షర కలం)**

కేంద్రం విడుదల చేసిన వెనుకబడిన జిల్లాల జాబితాలో వ్యవసాయ రంగం పరంగా నారాయణపేట జిల్లా ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే అరేళ్లవరకు వ్యవసాయ పనిముట్లకు, యంత్రాలకు భారీగా నిధులు రానున్నాయని వాటిని జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇదంతా ఎంపీ అరుణమ్మ కృషి వల్లే సాధ్యమైందం టున్న జిల్లా ప్రజలు తమ ప్రాంతం జిల్లా అభివృద్ధికి కృషి చేసిన ఎంపీ అరుణమ్మకు, కేంద్రం ప్రభుత్వం పెద్దలకు రుణపడి ఉంటామని ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ధీరత్వానికి.. తెలంగాణ నేల పోరాట పటిమకు ప్రతీక చాకలి ఐలమ్మ.

**రజాకార్లను తరిమికొట్టిన ధీరురాలు.**

**ప్రజాపోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన యోధురాలు.**



**ఐలమ్మ 130వ జయంతి వేడుకలు?**

నారాయణపేట జిల్లా ప్రతినిధి/ధన్వాడ ,సయ్యద్, సెప్టెంబర్ 26, (అక్షర కలం)

ధన్వాడ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె సేవను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ధన్వాడ రజక సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధీరవనిత చాకలి ఐలమ్మ

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్లగొండ సెప్టెంబర్ 26 (అక్షర కలం ):**

వీరనారి చాకలి ఐలమ్మ 130 వ జయంతి ని పురస్కరించుకొని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లా కేంద్రంలో నాగర్జున సాగర్ రోడ్ లో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి ఆమె పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో చాకలి ఐలమ్మ కీలక పాత్ర పోషించారని , ఆనాటి దేశ్ ముఖ్ లపై తిరుగుబాటు చేసి భూ పోరాటానికి నాంది పలికారని , తెలంగాణ ఉద్యమంలో చాకలి ఐలమ్మ పాత్ర ఎంతో ఉందని,రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26 న అధికారికంగా నిర్వహిస్తున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని ఆమె పిలుపుని చ్చారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ,ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బీసీ సంఘాల ప్రతినిధులు కొండూరు సత్యనారాయణ, రామరాజు, వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర పిలుపు...

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సయ్యద్, సెప్టెంబర్ 26, (అక్షర కలం)**





రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల సత్తా చాటాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర పిలుపునిచ్చారు. నారాయణపేట జిల్లా సగర సంఘం ముఖ్యుల సమావేశం శుక్రవారం మక్తల్ లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర హాజరై మాట్లాడారు. నారాయణపేట జిల్లాలో సగరులు నివాసమున్న ప్రతి గ్రామంలో సర్పంచ్ గా, ఎంపీటీసీ గా పోటీ చేయాలని, పోటీ చేసే అభ్యర్థులకు రాష్ట్ర సంఘం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. బిసి కులసంఘాల నాయకులతో మాట్లాడి పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు.

### అక్టోబర్ 12 న జిల్లా నూతన కార్యవర్గం:–

నారాయణపేట జిల్లా సగర సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటుకు వచ్చేనెల అక్టోబర్ 12 వ తేదీన సర్వసభ్య సమావేశం నిర్వహించాలని జిల్లా సగర సంఘం ముఖ్యులు రాష్ట్ర అధ్యక్షులతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. అన్ని గ్రామ సంఘాల కమిటీలు ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నారు. జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు సగర అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య సగర, రామాపురం హనుమంత్ సగర, ఆంజనేయులు సగర, అనంత ప్రసాద్ శేఖర్ సగర, వెంకటేష్ సగర, రామకృష్ణ సగర, శంకర్ సగర, మహేష్ సగర తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి ఐతే పాలకీడు మండలం సస్య శ్యామలం

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సూర్యాపేట, సెప్టెంబర్ 25 (అక్షరకలం ):**





పాలకీడు మండలం అలింగాపురం వద్ద అలింగాపురం నుండి రాఘవాపురం వరకు కోటి రూపాయలతో నిర్మించిన మెటల్ లింక్ రోడ్డు ను శుక్రవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గరిడేపల్లి నుండి అలింగాపురం వరకు 30 కోట్లతో డబల్ రోడ్డు నిర్మించానని తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ ద్వారా హుజూర్నగర్ నియోజకవర్గం లో గరిడేపల్లి మండలంలో లక్య తండా నుండి కాపుర్య తండా వరకు 60 లక్షలతో, పాలకీడు మండలం లో బాపూజీ తండా నుండి ఆర్ %డ% బి రోడ్ వరకు 40 లక్షలు, గుండ్లపాడు నుండి దేవలతండా వరకు 3 కోట్లు, మఠంపల్లి మండలం రఘునాథపాలెం నుండి పెదవీడు వరకు 3 కోట్లు రోడ్లు నిర్మించేందుకు నిధులు మంజూరు అయ్యాయని అలాగే కోదాడ నియోజకవర్గంలో అనంతగిరి మండల కేంద్రం నుండి బొజ్జగూడెం తండా వరకు 2.3 కోట్లు, మోతే నుండి గోల్ తండా వరకు 4.0 కోట్లు, నడిగూడెం మండలం రామాపురం నుండి ఎక్లాస్ ఖన్ పేట వరకు 3.2 కోట్లు మొత్తం కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గలలో గిరిజన ప్రాంతాలలో అంతర్గత రోడ్లు నిర్మించేందుకు మొత్తం 20.3 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. అనంతరం నేరేడు చర్ల మున్సిపాలిటీలో జానపాడు రోడ్ లో ఎస్ డి ఎఫ్ నిధులు 41.25 లక్షలతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను మంత్రి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారుఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఆర్డీఓ శ్రీనివాసులు, పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,పంచాయతీ రాజ్ ఈఈ వెంకటయ్య, తహసీల్దార్ కమలాకర్, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, డి ఈ రమాదేవి, ఏ ఈ స్వాతి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర కువినతి పత్రం అందజేసిన మాజీ కౌన్సిలర్ రమేష్ జి...



**నల్లగొండ సెప్టెంబర్ 25 అక్షర కలం:**

నందికొండ మున్సిపాలిటీలో పిచ్చి మొక్కలు , చెత్తకుప్పలు పెరిగిపోవడం వలన ప్రజలు దోమల బారిన పడి ఆరోగ్యాలు క్షీణించి విష జ్వరాలతో అవస్థలు పడుతున్నారన్న విషయాన్ని నందికొండ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ , %దీ = ా% మాజీ ఫ్లోర్ లీడర్ హీరేకార్ రమేష్ జి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు స్థానిక సంస్థల కలెక్టర్ నారాయణ అమిత్ ను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . అనంతరం రమేష్ జీ మాట్లాడుతూ నందికొండ మున్సిపాలిటీ సందర్శించాలని ,పరిశుభ్రమైన నందికొండగా మార్చాలని కలెక్టర్ ను కోరామని అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు . ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ కు దేశ విదేశాల నుండి పర్యాటకులు సందర్శిస్తున్నందున మున్సిపాలిటీని ఎప్పటికప్పుడు పిచ్చి చెట్లను ,చెత్తకుప్పలను తొలగిస్తూ నందికొండ మున్సిపాలిటీ ను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు.

## సైబర్ క్రైమ్స్ పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**చిట్యాల : అక్షరకలం, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలో ఉన్న ఆరెగూడెం గ్రామంలో స్ఫూర్తి సేవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున యువతకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్యాల ఎస్సై మామిడి రవి పాల్గొన్నారు. ఈ ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ క్రైమ్స్ జరుగుతున్నందున , ప్రతి ఒక్క పౌరుడు సామాజిక బాధ్యతగా తీసుకొని యువతకు అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ పై యువత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సేవా యూత్ అసోసియేషన్ ఆగు భాస్కర్, బెల్లి సత్తయ్య, అసోసియేషన్ సభ్యులు, గ్రామ యువత, తదితరులు పాల్గొన్నారు.



## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**నాల్గు లక్షల విలువైన ఐదు బైకులుస్వాధీనం.**

**డిఎస్పీ ఎన్.లింగయ్య.**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, సయ్యద్, సెప్టెంబర్, 26, (అక్షర కలం)**

మక్తల్: అంతరాష్ట్ర ముగ్గురు దొంగల ముఠాను అరెస్టు చేసి వారి నుంచి నాలుగు లక్షల విలువైన ఐదు ఫైన్ బైకులను స్వాధీనం చేసుకున్నట్టుగా నారాయణపేట డిఎస్పి లింగయ్య తెలిపారు. శుక్రవారం మక్తల్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ ఎన్ లింగయ్య మాట్లాడుతూ .పట్టణానికి చెందిన రెహమాన్ అనే వ్యక్తి ఇటీవల ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంక్వాయిరీ చేయగా కర్ణాటకకు చెందిన దుర్గాప్ప. ఎల్లప్ప.ముటాగా ఎర్పడి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో పలు







పోలీస్ స్టేషన్ పరిధిలోని బైకులు దొంగతనం చేసి రాయిచూర్ లో బైక్ మెకానిక్ గా ఉన్న శంషోద్దీన్ కు అప్పగించగా ఆయన వీటిని అమ్మి పెట్టేవాడని తమ ఎంక్వాయిరీలో తెలిందని డీఎస్పీ తెలిపారు .ఈ సెర్చ్ ఆపరేషన్ లో పనిచేసిన అశోక్.నరేష్. శశి.శ్రీకాంత్ కానిస్టేబుల్స్ కి రివార్డుకై పై అధికారులకు నివేదిక పంపుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామలాల్.మక్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**నల్లగొండ సెప్టెంబర్ 26 అక్షర కలం :**

భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ . ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రమేష్,ఎస్బి డీఎస్పీ మల్లారెడ్డి,ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాసులు,ఏ.ఓ శ్రీనివాస్ ఆర్.ఐలు సంతోష్,శ్రీను మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారు శ్రీ మహాలక్ష్మి రూపం





**హుస్నాబాద్ సెప్టెంబర్ 26 అక్షర కలం :**

మహాలక్ష్మి అమ్మ వారిని దర్శించుకున్న సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే సాయి పద్మావతి గారికి వేద పండితులచే పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు తధానంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే సాయి రమాదేవి దర్శనం చేసుకున్నారు అనంతరం ఆలయ నిర్వాహకులు జి కిరణ్ కుమార్ పురోహితులు వేదమంత్రాలతో అమ్మవారి చిత్రపటం వారిని శాలువా తో ఘనంగా సన్మానించారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె సాయి రమాదేవి శ్రీ అష్టలక్ష్మి సహిత లలితా పరమేశ్వరి అమ్మవారి దేవాలయాన్ని ఐదవ రోజున శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శనం చేసుకోవడం జరిగింది. వేడుకల సందర్భంగా శ్రీ మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మరియు లక్ష పుష్పర్చన తో పాటు చండీహోమం పాల్గొనడం జరిగిందని నిర్వహించారని ఆలయ నిర్వాహకులు కిరణ్ కుమార్ తెలిపారు దానిలో పురోహితులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు వారి వెంట ఆలయ నిర్వాహకులు జి కిరణ్ కుమార్ మరియు వైదిక నిర్వాహకులు పురోహితులు పూసాల వెంకటాచార్యులు రాజేందర్,అర్చకులు కృపాకారచార్యులు రాష్ట్ర గవర్నర్ గారిచే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత ప్రముఖ సంఘ సేవకులు వలస సుభాష్ చంద్రబోస్ కోర్టు సూపరిడెంట్ కరుణశ్రీ రాష్ట్ర యువజన అవార్డు గ్రహీత దొమ్మాట రాజు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ, కృషితో నారాయణపేట జిల్లాకు మహర్ధశ.

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా" బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి .**

నారాయణ పేట జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్,26, (అక్షర కలం)



దేశంలోనే వెనుకబడిన ప్రాంతాలుగా 100 జిల్లాల పేర్లతో జాబితాను రిలీజ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ కృషి మరువలేనిదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి కొనియాడారు.భారత ప్రధాని నరేంద్రమోడీ ఆదేశాలమేరకు వ్యవసాయ రంగంలో వెనకబడిన జిల్లాగా,కేంద్రం విడుదల చేసిన ఆస్పిరేషన్ జాబితాలో తెలంగాణ నుంచి ఎంపికైన మన నారాయణపేట జిల్లా ఉండడం నరేంద్రమోడీ దూర ద్రుష్టి, జేజమ్మ శ్రమ మరువలేనిదని లక్ష్మీకాంత్ రెడ్డి కొనియాడారు.ఈ పథకంలో రాబోయే ఆరేళ్ల వరకు జిల్లాలోని వ్యవసాయ అవసరాలకు, పనిముట్లకు, యంత్రాలు, మిషనరీ, ఇతర అవసరాలకు భారీగా కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు విడుదల చేయబడతాయని, వ్యవసాయరంగంలో నారాయణపేట జిల్లాకు మహర్దశ రాబోతోందని తెలియజేసారు.కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 అస్పిరెంట్స్ జిల్లాల జాబితాలో మన నారాయణపేట జిల్లా ఉండటం మన అందరి అదృష్టమన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని శ్రీ నరేంద్ర మోడీకి ,ఎంపీ డీకే అరుణమ్మ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి . కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మరో అరెళ్లపాటు జిల్లా రైతాంగానికి, వ్యవసాయ రుణాలు, పరికరాలు, ఆధునికరణకు భారీగా నిధులు ఇవ్వబోతుందని, రైతాంగం వీటిని వినియోగించుకొని, వ్యవసాయరంగంలో ఒక కొత్త విప్లవం తీసుకరావాలని, రైతాంగానికి జేజమ్మ గారు ఒక రైతు బిడ్డగా, ఎంపి గా రైతులకు వెన్నెముకగా నిలుస్తారని బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి తెలియజేసారు.

# బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో 42% రిజర్వేషన్ కల్పించాం

## రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సూర్యాపేట సెప్టెంబర్ 26 అక్షర కలం :**







శుక్రవారం హుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో చాకలి ఐలమ్మ 135 వ జయంతి సందర్భంగా గూడెపు శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర చాలా గొప్పదని, నాటి నైజాం ప్రభుత్వంలో భూసంస్కరణల కోసం విరోచిత పోరాటం చేశారని,వారి చరిత్ర విద్యార్థులకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. మా ప్రభుత్వం చాకలి ఐలమ్మ కు గుర్తింపుగా కోటి ఉమెన్స్ యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడమే కాకుండా వారి పేరుకు తగ్గట్టుగా వందల కోట్లతో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామి యూనివర్సిటీగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి అన్నారు.స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ చరిత్రలో మొదటిసారిగాతెలంగాణ ప్రభుత్వం లో తాను చైర్మన్ గా ఉన్నా కమిటీ 3.70 కోట్ల మందిని ఇంటింటి సర్వే నిర్వహించి బి సి కులగణన చేసిందని,రాష్ట్రంలో 50% బీసీలు ఉన్నారని మా ప్రభుత్వం బీసిలకు విద్యలో, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర క్యాబినెట్, శాసనసభలో బిల్లును ఆమోదించి చట్టం చేశామని బీసీలకు అన్ని విధాల సహాయం చేసేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. బూరుగడ్డ చెరువు తెగినప్పుడు 2.6 కోట్లతో యుద్ధ ప్రతిపాదికన మరమ్మతులు చేపించామని,దేవాలయం అభివృద్ధికి 80 లక్షల రూపాయలు మంజూరు చేసామని గ్రామంలో పలు సిసి రోడ్లు నిర్మించామని తెలిపారు. పేదలకు సరైన విద్యా,వైద్య అవకాశాలు కల్పించేందుకు 7.5 కోట్లతో జూనియర్ కాలేజ్,4.5 కోట్లతో డిగ్రీ కాలేజ్ లకు నూతన భవనాలు, హుజూర్నగర్ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి,డయాలసిస్ సెంటర్, సిటీ స్కాన్ సెంటర్ ఏర్పాటు చేశామని పేదలకు సొంత ఇల్లు ఉండాలని రామస్వామి గుట్ట వద్ద 2120 సింగిల్ బెడ్ రూమ్ ఇల్లులు నిర్మించామని,అలాగే యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు 6 కోట్లతో ఐటిఐ కాలేజ్,40 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను మంజూరు చేశామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. తాను గెలిచిన ప్రతిసారి విద్యా, వైద్యం, సాగునీరు, తాగునీరు లాంటి మౌలిక వసతులు ఏర్పాటుచేసి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా కృషి చేస్తున్నాని తెలిపారు.అంతకుముందు హుజూర్నగర్ పట్టణం గోవిందాపురం లో 2.0 కోట్ల రూపాయలతో నిర్మంచిన బ్రిడ్జి ని మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్నగర్ పట్టణ వాసులు కు వర్షాలు కురిసినప్పుడు చాలా ఇబ్బంది పడుతున్నారని పట్టణ వాసులకు మేలు జరిగేలా 2 కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరు చేసి నేడు ప్రారంభించటం చాలా సంతోషంగా ఉందని ప్రజలకు అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు హుజూర్నగర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు రాధికా అరుణ కుమార్, బెల్లంకొండ విజయలక్ష్మి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పెద్దలు,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు నాణ్యతతో వేగవంతంగా నిర్మించాలి..





**గరిడేపల్లి సెప్టెంబర్ 26 అక్షర కలం:**

గరిడేపల్లి మండలం గానుగబండ, కల్మలచెరువు గ్రామాలలో పలు రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్లు నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను కాంట్రాక్టర్లను ఆదేశించారు శుక్రవారం గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో గానుగ బండ నుండి పరెడ్డిగూడెం వరకు 2 కి. మీ దురాన్ని 1.40 కోట్లతో,గానుగ బండ నుండి హనుమంతుల గూడెం వరకు 3.5 కోట్లతో 5 కి. మీ దూరాన్ని నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు అలాగే కల్మలచెరువు గ్రామంలో కల్మలచెరువు నుండి దిర్శించర్ల - చేవ్వారిగుడెం వరకు 4.6 కిలోమీటర్ల దూరాన్ని 3.5 కోట్లతో నిర్మించే రోడ్డుకు, కల్మలచెరువు నుండి గానుగబండ వరకు 4 కిలోమీటర్ల దూరాన్ని 2.8 కోట్ల నిర్మించే రోడ్డుకు, కల్మల చెరువు నుండి పాలకీడు సబ్ స్టేషన్ వరకు 6 కిలోమీటర్ల దూరాన్ని 4.2 కోట్లతో నిర్మించే రోడ్డుకు,కల్మల చెరువు నుండి బోత్తలపాలెం వరకు 5కిలోమీటర్ల దూరం 3.5 కోట్లతో నిర్మించే రోడ్డుకు, సోమ్లాతండా వద్ద కల్మల చెరువు నుండి సోమ్లా తండా వరకు 1.2 కి మీ దూరాన్ని 84 లక్షల రూపాయలతో నిర్మించే రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.అనంతరం దుర్గామాతను దర్శించుకొని మీరందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు పంచాయతీరాజ్ ఈఈ వెంకటయ్య, తహసిల్దార్ కవిత, అధికారులు, గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

# కుండ పోత వర్షంలో భక్తుల తాకిడి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి/మక్తల్. సెప్టెంబర్ 26, (అక్షర కలం)**




పట్టణంలో గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం ఏకాధాటిగా వర్షం కురుస్తున్న తెల్లవారుజాము నుండి దేవాలయాలకు భక్తుల తగ్గలేదు. ముఖ్యంగా అమ్మవారి దేవాలయాలకు వర్షంలో తడుస్తూ భక్తులు వెళ్తున్నారు. అతి పురాతనమైన నల్లజానమ్మ అమ్మవారిని దర్శించుకోవడంలో భక్తులు ఎక్కువ ఆసక్తి చూపుతారు.అలా శుక్రవారం రోజు అమ్మవారిని దర్శించి కొలిచే వారికి అంతా మంచి జరుగుతుందని ఆ నమ్మకంతో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా చిన్న , పిల్లలు. దంపతులు. మహిళలు పెద్ద ఎత్తున వర్షం కురుస్తున్న లేక్క చేయకుండా అమ్మవారి దర్శనానికి క్యూలో నిలబడ్డారు.శరన్నవరాత్రి సందర్భంగా నల్లజానమ్మ అమ్మవారిని తడి బట్టలు తొమ్మిది రోజులపాటు దర్శించుకోవడం ఇక్కడ ప్రత్యేకత . ఇంతటి మహిన్మానితమైన దేవాలయానికి లక్షల్లో ఆదాయం వస్తున్న సౌకర్యాలు లేవని ప్రత్యేక దినాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయం కమిటీ పై కొందరు పెత్తనం చేలాయిస్తున్నరని, అదేవిధంగా భక్తులు అవస్థలు పట్టించుకోవడం లేదంటున్నారు.దేవాలయానికి విశాలమైన ఆవరణ లక్షల్లో ఆదాయం ఉన్న అనధికారికంగా కొందరు నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఈవిషయం పై వారిని ప్రశ్నిస్తే వ్యంగంగా అంటున్నారని భక్తులు అంటున్నారు.

ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నిధులను దేవాలయం అభివృద్ధికి ఉపయోగించే చర్యలు తీసుకునేలా ఎండోమెంట్ అధికారులను ఆదేశించాలని భక్తులు కోరుతున్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగిశాక అమ్మవారి ఆలయ హుండీని లేక్కించడం జరుతుందని ఆ లెక్కలపై ఎండోమెంట్ అధికారులు నియంత్రణ చేయాలని దేవాలయానికి వచ్చిన ఆదాయం దేవాలయ అభివృద్ధికి ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955